ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం 01 నవంబర్ 2026 సంపుటి: 19 సంచిక: 245 పేజీలు: 12 వెల: రూ.3 RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: తృతీయ - 25:08:31 వరకు నక్షత్రంకృతిక - 13:26:41 వరకు కరణంవణిజ - 14:38:41 వరకు, విష్టి - 25:08:31 వరకు పక్షంకృష్ణ యోగంవ్యతీపాత - 07:18:20 వరకు, వారీయన - 27:40:16 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

పోలాండ్‌లో తీవ్ర రాజ్యాంగ సంక్షోభం..

న్యూఢిల్లీ, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
పోలాండ్‌లో చాలాకాలంగా కొనసాగుతున్న న్యాయవ్యవస్థ సంక్షోభం ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చింది. రాజ్యాంగ న్యాయస్థానం (కాన్‌స్టిట్యూషనల్ ట్రైబ్యునల్) అధ్యక్షుడు బోగ్డాన్ శ్వియెచ్‌కోవ్‌స్కీని సస్పెండ్ చేయడంతో దేశవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అనూహ్య పరిణామంతో రాజధాని వార్సాలో నిరసనలు వెల్లువెత్తగా, న్యాయస్థానం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. అక్టోబర్ 30న

మిగతా 2లో..

మోదీ పాలనతో దేశంలో పేదరికం తగ్గింది

పేదరికాన్ని అనుభవించిన నేత ప్రధాని మోదీ
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
వరల్డ్ బ్యాంక్ లెక్కలే నిదర్శనమన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ఆధునిక చరిత్రలోనే అత్యంత వేగవంతమైన పేదరిక నిర్మూలనను సాధించినట్లు ప్రపంచ బ్యాంక్ విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రపంచ బ్యాంక్ పావర్టీ అండ్

మిగతా 2లో..




భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమయ్యాయి

దేశ విభజనకు కుట్ర చేస్తున్నాయి
దేశాభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరు
విపక్షాల కుట్రలను ఐక్యంగా ఎదుర్కోవాలి
మావోయిస్టు హింసకు ముగింపు పలికాం..
నక్సలిజంపై తుది పోరులో పైచేయి
సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ప్రధాని నివాళి



న్యూఢిల్లీ, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే దిమాగ్ నక్సల్స్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రధాని నరేంద్రమోదీ సూచించారు. భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమై, దేశంలో విభజనను ప్రోత్సహించాలని కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల వేదికగా అబద్ధాలను, వదంతులను వ్యాప్తి చేస్తూ అస్థిరతను సృష్టించే పనిలో నిమగ్నమయ్యాయని మండిపడ్డారు. ఇప్పుడు దేశంలో ప్రతిపక్షాలు తమ బాధ్యతలను విడిచిపెట్టాయి. ఇవి నిరసనలకు బదులు అడ్డంకులు సృష్టించేవిగా మారాయి. నిరాశతో ఆ పార్టీలు దేశ అభివృద్ధికి ఆటంకాలు

మిగతా 2లో..



బీజేపీ గెలుపు చట్టవిరుద్ధం

2024 లోక్‌సభ ఎన్నికలు చట్టవిరుద్ధం
దేశంలో మారుతున్నరాజకీయ పరిస్థితులు
ప్రజల గొంతుకను కాపాడేందుకే పోరాటం
జ్ఞానేశ్ ఎక్కువ కాలం సీఈసీగా కొనసాగలేరు
13.3 కోట్ల ఓట్లను జాబితా నుంచి తొలగించారు
దిల్లీలో కాంగ్రెస్ మాక్ పార్లమెంట్ నిర్వహణ
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పై అభిశంసన తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
2024 లోక్‌సభ ఎన్నికల చట్టబద్ధతను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. భారీ ఎత్తున ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడం ద్వారా ఎన్నికల ప్రక్రియనే అపహాస్యం చేశారని, బీజేపీ ఎంపీలు అక్రమంగా లోక్‌సభలో అడుగుపెట్టారని ఆయన ధ్వజమెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా


మిగతా 2లో..

నేడు ఇండి కూటమి 'దిల్లీ మార్చ్'

దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు
ప్రతిష్టాత్మకంగా తీసుకున్నవిపక్ష నేతలు
భారీగా పాల్గొనాలని రాహుల్ గాంధీ పిలుపు
మార్చ్‌కు అనుమతి లేదన్న పోలీసులు
ర్యాలీ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి): నవంబర్ 1న దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండి కూటమి తలపెట్టనున్న భారీ ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు, పౌరులు, యువకులు అధిక సంఖ్యలో తరలిరావాలని అన్నారు. శనివారం తన 'ఎక్స్' ఖాతాలో ర్యాలీకి సంబంధించిన వివరాలను ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు మింటో రోడ్- కన్నాట్ ప్లేస్ జంక్షన్ నుంచి ప్రారంభమయ్యే మార్చ్, రామ్‌లీలా మైదానం వరకు సాగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా,

మిగతా 2లో..



జీఎస్ఎల్వీ-ఎఫ్18 ప్రయోగం సక్సెస్..

నింగిలోకి మూడు దశల జీఎస్ఎల్వీ రాకెట్
శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందనలు

శ్రీహరికోట, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి శుక్రవారం అర్ధరాత్రి చేపట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ప్రయోగం నూటికి నూరు శాతం విజయవంతమైంది. తదుపరి తరం నావిగేషన్ శాటిలైట్ అయిన 'ఎన్‌వీఎస్-03' ను ఈ రాకెట్ నిర్దేశిత జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ లోకి అత్యంత కచ్చితత్వంతో ప్రవేశపెట్టింది. 24 గంటల కౌంట్‌డౌన్ ముగిసిన అనంతరం, శుక్రవారం రాత్రి సరిగ్గా 11:51 గంటలకు రెండో ప్రయోగ వేదిక నుంచి 50 మీటర్ల ఎత్తున్న ఈ మూడు దశల జీఎస్ఎల్వీ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. మొత్తం 420 టన్నుల లిఫ్ట్-ఆఫ్ బరువుతో బయలుదేరిన ఈ రాకెట్, 2,232 కిలోల బరువు కలిగిన ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలో మోహరించినట్లు ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. "ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని మోసుకెళ్లిన

మిగతా 2లో..



త్వరలోనే అమెరికా-ఇరాన్ ఒప్పందం?

యురేనియం బదిలీపై కుదిరిన రాజీ!?
మూడో దేశానికి యురేనియం నిల్వలు!
చైనా హామీదారుగా వ్యవహరించే అవకాశం?
7 రోజుల్లో హర్మూజ్ ఓపెన్ చేసే ఛాన్స్

న్యూఢిల్లీ, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం ఖరారు కానుందా? శుద్ధిచేసిన యురేనియం, హర్మూజ్ విషయంలో ప్రతిపాదనలు సిద్ధమ య్యాయా? అంటే అవుననే అంటున్నాయి అంతర్జాతీయ మీడియా నివేదికలు. అల్ అరేబియా ఇంగ్లీష్ అనే అరబ్ పత్రిక నివేదిక ప్రకారం.. అమెరికా,

మిగతా 12లో..

సీఎంకు అబద్ధాల్లో ఆస్కార్ అవార్డు

అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి
భూములను కాపాడిందే బీఆర్ఎస్ ప్రభుత్వం
బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు
మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్ర విమర్శలు
నో పబ్లిక్ ఇంట్రెస్ట్.. ఓన్లీ ప్రైవేట్ ఇంట్రెస్ట్..
సీఎం రేవంత్ సర్కార్ గెజిట్‌పై హరీశ్ రావు



హైదరాబాద్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మియాపూర్ భూముల విషయంలో బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిపోను న్నారని దుయ్యబట్టారు. సీఎంకు అబద్ధాల్లో ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని వ్యాఖ్యనిం చారు. మియాపూర్ భూములు తెలంగాణ ప్రభుత్వానికి చెందినవేనని సుప్రీంకోర్టు వెల్లడించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అబద్ధాలతో క్రెడిట్ చోరీలకు పాల్పడుతు న్నారని విమర్శించారు. మియాపూర్ భూముల విషయంపై సుప్రీం కోర్టు జడ్జిమెంట్ కాపీ కూడా ఇంకా రాకముందే ఆ భూములను అమ్ముకోవాలనే ఆతృత సీఎంలో కనిపించిందని ఆరోపించారు. కేసీఆర్ సీఎం అయ్యాక వైద్యనాథన్ అనే సీనియర్

మిగతా 12లో..

నవంబరు 3న ఇందిరమ్మ ఫ్లాట్ల లక్కీ డ్రా

నాలుగు నియోజకవర్గాల్లో డ్రా ద్వారా ఎంపిక

హైదరాబాద్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలోని మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఎల్ఐజీ ఫ్లాట్ల కేటాయింపునకు నవంబరు 3న లాటరీ నిర్వహించనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గౌతమ్ వెల్లడించారు. ముషీరాబాద్, ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట, గోషామహల్ నియోజకవర్గాల్లోని ఇందిరమ్మ టవర్లలో ఫ్లాట్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు డ్రా తీయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో కేటాయించిన ఫ్లాట్లలో వివిధ కారణాలతో రద్దయిన వాటిని తిరిగి కేటాయించేందుకు నవంబరు 4న మాప్ అప్ లాటరీ నిర్వహించనున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఎల్ఐజీ ఫ్లాట్ల కోసం గతంలో దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం, ఆయా

మిగతా 12లో..



ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు గోదావరి జలాలు

నగరానికి అదనంగా 172 ఎంజీడీల నీరు సరఫరా
హైదరాబాద్ వాసులకు తీరనున్న తాగునీటి కష్టాలు



హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు మూసీ పునరుజ్జీవనానికి దోహదపడే గోదావరి మంచినీటి సరఫరా పథకం ఫేజ్-2లో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టులోని ప్యాకేజీ-2 పనులకు సంబంధించి ప్రభుత్వం 2026 జూన్ 24ను అధికారిక నియామక తేదీగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు రూ.7,360 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్‌కు అదనంగా 172 మిలియన్ గ్యాలన్ల నీరు అందుబాటులోకి రానుంది. దీంతో నగరంలో పెరుగుతున్న తాగునీటి డిమాండ్‌ను కొంతమేర తీర్చడంతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను గోదావరి నీటితో నింపేందుకు అవకాశం ఏర్పడనుంది.

హైదరాబాద్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు మూసీ పునరుజ్జీవనానికి దోహదపడే గోదావరి మంచినీటి సరఫరా పథకం ఫేజ్-2లో కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్టులోని ప్యాకేజీ-2 పనులకు సంబంధించి ప్రభుత్వం 2026 జూన్ 24ను అధికారిక నియామక తేదీగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు రూ.7,360 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్‌కు అదనంగా 172 మిలియన్ గ్యాలన్ల నీరు అందుబాటులోకి రానుంది. దీంతో నగరంలో పెరుగుతున్న తాగునీటి డిమాండ్‌ను కొంతమేర తీర్చడంతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను గోదావరి నీటితో నింపేందుకు అవకాశం ఏర్పడనుంది.
హైదరాబాద్ నగర జనాభా పెరుగుదల, విస్తరిస్తున్న నివాస ప్రాంతాలు,

మిగతా 2లో..

రామాంతపూర్ పెద్ద చెరువు వద్ద కూల్చివేతలు

చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని హైడ్రా

హైదరాబాద్, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో ఉన్న పెద్ద చెరువు వద్ద ఉద్రిక్తత నెలకొంది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలను 'హైడ్రా' అధికారులు కూల్చివేశారు. చెరువు స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడే చర్యల్లో భాగంగా ఈ కూల్చివేతలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ఉన్న ఓ భారీ షెడ్డును అధికారులు తొలగించారు. అధికారుల చర్యలతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆస్తుల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 ఏళ్లుగా తాము

మిగతా 2లో..

సంపాదకీయం

పేదరికాన్ని జయించిన భారత్

భారతదేశంలో తీవ్ర పేదరికం 12 ఏళ్ల కాలంలో అత్యంత వేగంగా క్షీణించిందని వరల్డ్ బ్యాంక్ తన తాజా నివేదికలో వెల్లడించింది. 2011 సంవత్సరంలో ఏకంగా దేశ జనాభాలో 27.1 శాతంగా ఉన్న తీవ్ర పేదరికం రేటు, 2023 నాటికి 2.6 శాతానికి పడిపోయిందని స్పష్టం చేసింది. ఈ కాలంలో భారతదేశం సుమారు 496 మిలియన్ల మంది ప్రజలను (49.6 కోట్లు) విజయవంతంగా పేదరికం నుంచి బయటపడేసిందని ప్రపంచ బ్యాంక్ తెలిపింది. 'ఇండియా పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్: అక్టోబర్ 2026' పేరిట విడుదలైన ఈ రిపోర్ట్ ప్రకారం– ఈ పేదరికం అంచనాలను 2021 కొనుగోలు– శక్తి– సమతుల్యత (ప్రూ– పర్చేజింగ్, పవర్, పారిటీ) ఆధారంగా లెక్కించారు. వరల్డ్ బ్యాంక్ ఈ నివేదికలో పేదరికాన్ని అంచనా వేయడానికి రోజుకు 4.20 డాలర్ల ఆదాయాన్ని దిగువ మధ్య ఆదాయ దేశాల పేదరిక పరిమితిగా, రోజుకు 3 అమెరికన్ డాలర్లను తీవ్ర పేదరిక ప్రమాణంగా తీసుకొని ఈ గణాంకాలను వెల్లడించింది. 2011–2023 మధ్య కాలంలో రోజుకు 4.20 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్న జనాభా వాటా 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గింది. ఈ మార్పుతో సుమారు 49.6 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు ప్రపంచ బ్యాంక్ నివేదిక పేర్కొంది. అదే సమయంలో రోజుకు 3 డాలర్ల కంటే తక్కువ ఆదాయంతో జీవించే తీవ్ర పేదరికం రేటు– 27.1 శాతం నుంచి 2.6 శాతానికి పడిపోయింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పేదరికాన్ని తగ్గించిన దేశాల్లో భారత్ కూడా ఒకటని వరల్డ్ బ్యాంక్ అభిప్రాయపడింది. గత దశాబ్ద కాలంలో భారత్– పేదరికాన్ని తగ్గించడంలో అద్భుతమైన పురోగతిని సాధించిందని పేర్కొంది. పేదరికం తగ్గినా ఆదాయ అసమానతలు మాత్రం కొనసాగుతున్నట్లు ప్రపంచ బ్యాంకు తెలిపింది. ఇక్కడ ఎక్కువగా సంపాదించే వారు, తక్కువగా సంపాదించే వారి ఆదాయం మధ్య భారీ వ్యత్యాసం ఉందని స్పష్టం చేసింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ వరల్డ్ బ్యాంక్ రిపోర్ట్‌పై ఎక్స్ వేదికగా స్పందించారు. భారతదేశంలో పేదరికం తగ్గడానికి కారణాల్ని కూడా వరల్డ్ బ్యాంక్ ప్రస్తావించినట్లు ఆమె తెలిపారు. వినియోగ వ్యయం పెరగడం, మెరుగైన ఉపాధి అవకాశాలు ముఖ్యంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు పెరగడం, ఆహార సబ్సిడీలతో పాటు ఇతర సామాజిక సంక్షేమ పథకాలు విస్తరించడం వంటివి పేదరికం తగ్గడానికి దోహదపడ్డాయని ప్రపంచ బ్యాంక్ గుర్తించినట్లు వెల్లడించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన విధానపరమైన నిర్ణయాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కారణంగానే ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని, తీర్పును గెల్చుకుంటోందని ఆమె అన్నారు. ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం, కుటుంబ ఆదాయాల్ని బలోపేతం చేయడం, ప్రజా సేవల పంపిణీ ద్వారా పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పుకొచ్చారు. రాబోయే సంవత్సరాల్లోనూ భారతదేశంలో పేదరికం తగ్గే అవకాశం ఉందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. రోజుకు 4.20 డాలర్ల ఆదాయ పరిమితి ప్రకారం 2026లో పేదరికం రేటు 14.2 శాతం నుంచి, 2028 నాటికి 12.1 శాతానికి తగ్గొచ్చని పేర్కొంది. అయితే ఇది ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా రూపొందించిన ప్రాథమిక అంచనాలేనని, ఉపాధి, ఆర్థిక గణాంకాల్లో మార్పులు వచ్చినప్పుడు దానికి అనుగుణంగా ఇది మారొచ్చని తెలిపింది.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కుటుంబాల జీవన ప్రమాణాలు ఇటీవలి కాలంలో మెరుగుపడ్డాయని ప్రపంచ బ్యాంక్ నివేదికలో పేర్కొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం వేగంగా తగ్గడంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరం గణనీయంగా తగ్గిందని స్పష్టం చేసింది. అయితే ఇప్పటికీ పేద కుటుంబాల్లో ఎక్కువ భాగం గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నారని నివేదిక తెలిపింది. ప్రధానంగా అక్కడ ఉత్పాదకత తక్కువగా ఉండటం, వ్యవసాయం కాకుండా ఇతర మెరుగైన ఉద్యోగాలు అందుబాటులో లేకపోవడం ప్రధాన సమస్యలు అని వివరించింది. దేశంలో పేద జనాభాలో దాదాపు 57 శాతం మంది ఉత్తర్ ప్రదేశ్ నుంచి బెంగాల్ వరకు విస్తరించిన రాష్ట్రాల్లోనే ఉన్నారని రిపోర్ట్ తెలిపింది. దేశవ్యాప్తంగా పేదరికాన్ని మరింత తగ్గించాలంటే ఈ రాష్ట్రాల్లో ఉపాధి అవకాశాల్ని మరింత పెంచడం కీలకం అని సూచించింది. మరోవైపు నినాదాలు ఇవ్వడం కాదు.. పేదల జీవితాలను మార్చడమే అసలైన పరిపాలన అని ప్రధాని మోదీ నిరూపించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రపంచ బ్యాంక్ పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్ గణాంకాలను ఉటంకిస్తూ ఆయన శనివారం కీలక ప్రకటన విడుదల చేశారు. 2011 నుంచి 2023 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా ఏకంగా 49.6 కోట్ల మంది భారతీయులు దిగువ–మధ్యతరగతి పేదరిక రేఖ నుంచి బయటపడ్డారని, దీంతో దేశంలో పేదరిక రేటు 57.7 శాతం నుంచి 16.1 శాతానికి భారీగా తగ్గిందని తెలిపారు. అలాగే రోజుకు 3 డాలర్ల ఆదాయ పరిమితితో లెక్కించే తీవ్ర పేదరికం 27.1 శాతం నుంచి కేవలం 2.6 శాతానికి పడిపోయి, దాదాపుగా కనుమరుగయ్యే దశకు చేరిందని అన్నారు. ఈ గణాంకాలు కేవలం కాగితాలకే పరిమితం కాలేదని, దేశంలోని ప్రతి పౌరుడి ఇంట్లో ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో 99.9 శాతం ఇళ్లకు విద్యుత్ సౌకర్యం లభించిందని, 2019 నాటికే గ్రామీణ పారిశుద్ధ్యం 100 శాతానికి చేరిందని వివరించారు. ఉజ్వల పథకం ద్వారా దాదాపు ప్రతి కుటుంబానికి ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ అందిందని, జల్ జీవన్ మిషన్ కింద 82 శాతానికి పైగా గ్రామీణ గృహాలకు నల్లా నీరు చేరుతోందని గుర్తుచేశారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ద్వారా 57 శాతానికి పైగా ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు, 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు. 2017 నుంచి 2023 మధ్య దేశంలో 13.4 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయని, ఇది పని చేయగల వయస్సున్న జనాభా పెరుగుదల కంటే రెండింతలు అధికమని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు మునుపెన్నడూ లేని రీతిలో ఉపాధి రంగంలోకి అడుగుపెట్టి లక్షలాది కుటుంబాలకు అదనపు ఆదాయాన్ని సమకూరుస్తున్నారని చెప్పారు. సామాన్యుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ.. నవంబర్ 9 నుంచి 487 రకాల కేన్సర్ నిరోధక మందుల బ్రాండ్ల ధరలను తగ్గించామని, వీటిలో 276 రకాల మందుల ధరలు 50శాతం నుంచి 90శాతం వరకు తగ్గాయని తెలిపారు. దీనివల్ల బాధితులకు ఏటా సుమారు రూ. 2,500 కోట్ల వరకు ఆదా కానుందన్నారు. మోదీ పేదరికాన్ని పుస్తకాల్లో చదివి తెలుసుకోలేదని, స్వయంగా అనుభవించి ఎదిగారని కిషన్ రెడ్డి తెలిపారు. వంటింట్లో పొగతో అల్లాడే తల్లి బాధ, తాగునీటి కోసం మైళ్ల దూరం నడిచే ఆడబిడ్డల వేదన, మందులు కొనలేని నిరుపేద కుటుంబాల ఆవేదనను దగ్గరుండి చూసిన నేత కాబట్టే వాటి నిర్మూలనకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అలాంటి వాస్తవికత ఎరుగని రాహుల్ గాంధీ వంటి నేతలు పేదరికం గురించి ఎప్పటికీ అర్థం చేసుకోలేరని విమర్శించారు. 140 కోట్ల మంది ప్రజల భాగస్వామ్యంతో స్వయం సమృద్ధ -- వికసిత్ భారత్ నిర్మాణానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదల జీవితాల్లో తెచ్చిన సానుకూల మార్పుల వల్లే దేశ ప్రజలు ప్రధాని మోదీ వెంటే దృఢంగా నిలబడ్డారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఏది ఏమైనా భారత్ లో పేదరికం తగ్గటం ఏ ఒక్కరి వాళ్ళ సాధ్యమయ్యేది కాదని సమిష్టి కృషితోనే సాధ్యమైందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు గోదావరి జలాలు

మొదటిపేజీ తరువాయి..

పారిశ్రామిక అవసరాల నేపథ్యంలో భవిష్యత్తులో నీటి డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గోదావరి జలాలను నగరానికి తరలించే పథకానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఫేజ్–2 పనులను హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టు పనుల కోసం రాంకీ––జీవీపీఆర్ సంయుక్త సంస్థ ఎల్–1గా నిలిచి కాంట్రాక్టును దక్కించుకుంది. తాజాగా ప్యాకేజీ–2కు సంబంధించిన నియామక తేదీని ప్రభుత్వం ఖరారు చేయడంతో నిర్మాణ పనుల పురోగతిని అంచనా వేయడానికి, గడువులను పర్యవేక్షించడానికి అధికారులకు స్పష్టత లభించనుంది. కాంట్రాక్టు నిబంధనల ప్రకారం పనుల్లో ఆలస్యం లేదా లోపాలు తలెత్తితే బాధ్యతను నిర్ణయించి చర్యలు తీసుకునేందుకు కూడా ఇది ఉపయోగపడనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఘన్‌పూర్ నుంచి ఉస్మాన్‌సాగర్, ముత్తంగి వరకు భారీ ఎంఎస్ పంపింగ్ మెయిన్లను నిర్మించనున్నారు. కోకాపేట్ నుంచి ఉస్మాన్‌సాగర్ క్యాండూట్ వరకు పైప్‌లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల మధ్య అనుసంధాన వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. గోదావరి జలాలను అవసరమైన ప్రాంతాలకు తరలించేందుకు ఈ పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థలు కీలకంగా పనిచేయనున్నాయి. ఘన్‌పూర్ వద్ద 80 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించనున్నారు. అలాగే 180 లక్షల లీటర్ల సామర్థ్యంతో ముడి నీటి రిజర్వాయర్, పంప్‌హౌస్, విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. నీటిని నిల్వ చేయడం, పంపింగ్ చేయడం, తదుపరి శుద్ధి కేంద్రాలకు తరలించడం వంటి అవసరాలకు ఈ మౌలిక సదుపాయాలు ఉపయోగపడతాయి. ఉస్మాన్‌సాగర్ వద్ద రోజుకు 120 మిలియన్ లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యంతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మించనున్నారు. దీనికి అనుబంధంగా శుద్ధి చేసిన నీటి నిల్వ రిజర్వాయర్, పంప్‌హౌస్‌లను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా హిమాయత్‌సాగర్ వద్ద రోజుకు 70 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో మరో నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించడంతో పాటు పంప్‌హౌస్ పనులు చేపట్టనున్నారు. గోదావరి మంచినీటి సరఫరా పథకం ఫేజ్–2ను కేవలం తాగునీటి ప్రాజెక్టుగానే కాకుండా హైదరాబాద్ జలవనరుల నిర్వహణలో భాగంగా కూడా ప్రభుత్వం పరిగణిస్తోంది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలకు గోదావరి నీటిని తరలించడం ద్వారా నగర నీటి అవసరాలను తీర్చడంలో ఈ జలాశయాల పాత్రను పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ ప్రాజెక్టు మూసీ పునరుజ్జీవనానికి ఎలా అనుసంధానమవుతుంది, జలాశయాల్లో నీటి నిల్వలు ఎలా నిర్వహిస్తారు, నగరానికి ఎంత మేర నీరు సరఫరా చేస్తారు వంటి అంశాలు అమలు ప్రణాళికపై ఆధారపడి ఉంటాయి.

భారత వ్యతిరేక శక్తులన్నీ
ఏకమయ్యాయి



మొదటిపేజీ తరువాయి..

కలిగిస్తున్నాయి. వారు చేస్తున్నది నిరసనలు కావు, అడ్డంకులు. ఈ వ్యవహారాన్నే వాళ్లు రాజకీయంగా మార్చారు. వాళ్లు రాజ్యాంగ మర్యాదలను భగ్నం చేస్తున్నారు. మిత్రులారా.. ఈ శక్తులు దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నాయి. మాతృభూమి బిడ్డల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ప్రధాని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశ ఐక్యతే మనల్ని ఒక జాతిగా ముందుకు నడిపిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలోనే నేడు దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన కొరత నెలకొన్నప్పటికీ, ఈ సంక్షోభాల నుంచి భార పౌరులను కాపాడుకోగలిగాం. ఇది భారతదేశ సామర్థ్యానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు. "ఇటీవలి కాలంలో ప్రపంచం ఇంధన సంక్షోభంతో సతమతమవ్వడం మనం చూశాం. కొన్ని దేశాల్లో డీజిల్, పెట్రోల్ కొనుగోళ్లపై పరిమితులు కూడా విధించాల్సి వచ్చింది. భారీ జనాభా కలిగి ఉండి, స్వదేశీ పెట్రోలియం ఉత్పత్తి తక్కువగా ఉన్న భారత్ లో అతిపెద్ద సంక్షోభం తలెత్తుందని అప్పట్లో అంచనాలు వేశారు. ఇలాంటి ఆందోళనల మధ్య, భారత వ్యతిరేక శక్తులు కూడా చురుగ్గా మారాయి. అయితే ఈ ప్రపంచ ఇంధన సంక్షోభం మన పౌరులపై ఎలాంటి ప్రభావం చూపకుండా అడ్డుకోగలగడం భారతదేశ సామర్థ్యానికి నిదర్శనం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొని ఉన్న అస్థిర పరిస్థితులను ప్రస్తావిస్తూ, భారతీయుల ఐక్యతే దేశానికి అతిపెద్ద రక్షణ కవచమని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో పేదరిక నిర్మూలన గురించి చర్చలు జరుగుతున్నాయి. పేదరికాన్ని తొలగిస్తామని చెప్పి ఇంతకు ముందు ఓట్లు అడిగారు. కానీ దేశంలో పేదరికం ఏ స్థితిలో ఉందో మనందరికీ తెలుసు. పేదరికాన్ని తొలగిస్తామని నినాదాలు చేసిన వారేమో మరింత ధనవంతులు అయ్యారని మోదీ పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం భారత్ అపూర్వమైన శక్తితో, దృఢ సంకల్పంతో ఉందని, దేశ ప్రజల్లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసమే ఇందుకు కారణమని అన్నారు. స్వతంత్ర భారత దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పటేల్ విగ్రహమైన స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం ప్రధాని ప్రసంగించారు. సర్దార్ పటేల్ కేవలం దేశ భౌగోళిక సరిహద్దులను మాత్రమే కలపలేదని, భారతీయులందరినీ భావోద్వేగ ఐక్యతతో బంధించారని కొనియాడారు. స్వాతంత్ర్యానంతరం 550కి పైగా సంస్థానాలను భారత్‌లో విలీనం చేసి అసాధారణమైన రాజకీయ సంస్కరణకు బాటలు వేశారని ప్రశంసించారు.

గుజరాత్‌లోని చారిత్రక సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టి దేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి పటేల్ పునాది వేశారని గుర్తుచేశారు. ఆ గొప్ప ఘట్టం పూర్తయి 75 ఏళ్లు గడిచిన సందర్భంగా దేశవ్యాప్తంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఘనంగా జరుగుతోందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల తరహాలోనే జాతీయ ఐక్యతా దినోత్సవం కూడా ప్రతి పౌరుడికి స్ఫూర్తిదాయక జాతీయ పండుగగా మారిందని మోదీ స్పష్టం చేశారు.దేశంలో అంతర్గత భద్రతకు పెద్ద సవాలుగా మారిన నక్సలిజంపై భద్రతా బలగాలు నిర్ణయాత్మక విజయాన్ని సాధించాయని ప్రధాని మోదీ ప్రకటించారు. కొన్నేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కఠినమైన ఆపరేషన్లతో మావోయిస్టు ప్రాబల్యం దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఏక్తా నగర్ వేదికగా పది వేల మందికి పైగా పారామిలటరీ, పోలీసు బలగాలతో పాటు వేలాది మంది కళాకారులతో భారీ ఐక్యతా పరేడ్ నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ముఖ్య కార్యక్రమాన్ని ఉదయం కాకుండా సాయంత్రం వేళల్లో ఏర్పాటు చేశారు. ఈ ఉదయం దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు ఉత్సాహంగా 'రన్ ఫర్ యూనిటీ' పరుగులో పాల్గొని దేశ సమగ్రతను చాటిచెప్పారని ప్రధాని తెలిపారు. జాతిని ఒక్కటిగా ఉంచేందుకు ప్రజలు చూపించిన అంకితభావం అభినందనీయమన్నారు. గణతంత్రం ప్రజలకు బాధ్యతను నేర్పిస్తే, ఐక్యత దేశాన్ని ముందుకు నడిపించే తిరుగులేని శక్తిని ఇస్తుందని చెప్పారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఏక్తా నగర్‌లో రూ.400 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 2014 నుంచి పటేల్ జయంతిని అధికారికంగా ఏక్తా దివస్‌గా నిర్వహిస్తున్నామని, సవాళ్లను అధిగమిస్తూ వికసిత్ భారత్ దిశగా దేశం వేగంగా అడుగులు వేస్తోందని ప్రధాని పునరుద్ఘాటించారు.

బీజేపీ గెలుపు చట్టవిరుద్ధం

మొదటిపేజీ తరువాయి..

'ఇండియా' కూటమి శనివారం నిర్వహించిన 'ప్రజా అభిశంసన' కార్యక్రమంలో రాహుల్ ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఏర్పాటు చేసిన ఈ మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా సుమారు 13.3 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారు. ఇది మొత్తం ఓటర్లలో దాదాపు 15 శాతానికి సమానం. అనేక నియోజకవర్గాల్లో గెలుపు మార్జిన్ కేవలం 3 శాతం మాత్రమే ఉన్నప్పుడు, ఇంత పెద్ద సంఖ్యలో ఓట్లను తొలగించడం ఎన్నికల నిష్పాక్షికతపై తీవ్రమైన సందేహాలు రేకెత్తిస్తోంది" అని అన్నారు. "2024 లోక్‌సభ ఎన్నికలు చట్టవిరుద్ధంగా జరిగాయని, బీజేపీ సభ్యులు అక్రమంగా పార్లమెంటులోకి ప్రవేశించారని స్వయంగా ఎన్నికల సంఘమే పరోక్షంగా అంగీకరిస్తోంది" అని రాహుల్ వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న నాయకత్వం తనను కాపాడుతుందని సీఈసీ భావిస్తే పొరపాటని, ప్రజల ఆగ్రహాన్ని గమనించాలని హెచ్చరించారు. "మీరు ఓట్ల దొంగతనానికి సహకరిస్తూనే ఉండండి. కానీ వీధుల్లో ఉన్న ప్రజలు మీరు వారికి చేసిన ద్రోహాన్ని ఎప్పటికీ మర్చిపోరని నేను హామీ ఇస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షత వహించారు. సీఈసీకి వ్యతిరేకంగా లాంఛనప్రాయ ప్రజా అభిశంసనను ఖర్గే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం దేశ ఆత్మపైనే దాడి చేస్తోందని, పార్లమెంటులో మాట్లాడేందుకు ప్రతిపక్షాలకు కనీస అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎన్నికల సంఘం పనితీరుకు వ్యతిరేకంగా తమ నిరసనను తెలియజేసేందుకే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఇండియా కూటమి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 19 రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు. దేశంలోని మొత్తం ఓటర్లలో 15 శాతానికి సమానమైన 13.3 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఎస్ఐఆర్ పేరిట తొలగించారని రాహుల్ ఆరోపించారు. "అంటే ప్రతి ఏడుగురు భారతీయులలో ఒకరి పేరును ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. గత లోక్‌సభ ఎన్నికల్లో వీరంతా ఓటు వేసి ఉండొచ్చు. అప్పట్లో ప్రతిపక్షానికి, అధికార పక్షానికి మధ్య ఉన్న ఓట్ల తేడా కేవలం 3శాతం మాత్రమే. ఇప్పుడు ఎన్నికల సంఘమే స్వయంగా ఆ ఓటర్లలో 15శాతం మంది అసలు ఓటు వేసి ఉండకూడదని చెబుతోంది. అంటే 2024 లోక్‌సభ ఎన్నికలు చట్టవిరుద్ధమని, ఆ ఎన్నికల ద్వారా లోక్‌సభలోకి ప్రవేశించిన బీజేపీ సభ్యుల ప్రవేశం కూడా చట్టవిరుద్ధమేనని ఈసీ పరోక్షంగా అంగీకరిస్తోంది" అని రాహుల్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌లో అక్రమాలకు సంబంధించి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాల వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని రాహుల్ చెప్పారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఎక్కువ కాలం కొనసాగలేరని అన్నారు. జ్ఞానేశ్‌కు వ్యతిరేకంగా తాము సేకరించిన ఆధారాలను బయటపెట్టిన తర్వాత కూడా బీజేపీ ఆయనను ఆ పదవిలో ఉంచాలని పట్టుపడితే అప్పుడు ఆ పార్టీ అసలు ఉద్దేశ్యం ఏమిటో స్పష్టమవుతుందన్నారు. దిల్లీలో నిర్వహించిన 'మాక్ పార్లమెంట్' సమావేశాన్ని కేవలం ఎంపీలు, పౌరుల సమావేశంగా మాత్రమే కాకుండా ఎన్నికల ప్రక్రియను దెబ్బతీయడంలో భాగస్వాములైన వారందరికీ వ్యతిరేకంగా ప్రయోగించే ఒక రాజకీయ ఆయుధంగా చూడాలని రాహుల్ పిలుపునిచ్చారు.

నేడు ఇండి కూటమి 'దిల్లీ మార్చ్'

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల కమిషన్ కలిసి భారత ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న తీరుపైనే ఈ నిరసన చేపడుతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. ర్యాలీలో పాల్గొనేందుకు ప్రజలు దిల్లీకి రాకుండా అడ్డుకునేందుకు అమిత్ షా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, రాహుల్‌గాంధీ పోస్టుపై స్పందించిన దిల్లీ పోలీసులు, కన్నాట్ ప్లేస్ నుంచి మార్చ్ ప్రారంభించడానికి ఎటువంటి దరఖాస్తు అందలేదని పేర్కొన్నారు. అదే సమయంలో ఎంపీలు, రాజకీయ నాయకులు తమ ప్రైవేట్ వాహనాల్లో కాన్స్టిట్యూషన్ క్లబ్‌కు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. అలాగే, గతంలో నిరసనలకు వేదికైన జంతర్ మంతర్ ఎలాంటి కార్యక్రమాలు తలపెట్టరాదని ఇదివరకే ప్రకటించారు. ఇండి కూటమి ర్యాలీ నేపథ్యంలో దిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా రాంలీలా మైదానంలో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. సెంట్రల్ డిస్ట్రిక్ట్ సహా పలు దిల్లీ పోలీస్ విభాగాలకు చెందిన సిబ్బంది, అదనంగా పారామిలిటరీ బలగాలను రంగంలోకి దించుతున్నారు. అలాగే దిల్లీలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సెంట్రల్ దిల్లీలోని కీలకమార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. ట్రాఫిక్ పరిస్థితిని బట్టి, సెంట్రల్ దిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్ టి–పాయింట్, రాజ్‌ఘాట్, దిల్లీ గేట్, ఐటీఓ ఎ–పాయింట్, అజ్మేరీ గేట్ రెడ్ లైట్, రంజీత్ సింగ్ ఫ్లైఓవర్, ఝండేవలన్ రౌండ్‌అబౌట్, తుర్క్‌మన్ గేట్, మిర్దార్డ్ చౌక్‌తో సహా కీలక కూడళ్లలో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు. రైలు ప్రయాణికులు ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఇండి కూటమి తలపెట్టనున్న ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొనడానికి ప్రజలు దిల్లీకి తరలివస్తున్నారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. "ఏది ఏమైనా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ర్యాలీ చేపడతాం. దేశం నలుమూలల నుంచి జనం అధిక సంఖ్యలో దిల్లీకి బయలుదేరారు. దిల్లీ ఇప్పటివరకు చూసిన అతిపెద్ద ర్యాలీల్లో ఇది ఒకటిగా నిలుస్తుంది" అని మీడియాతో చెప్పారు. ఇదిలా ఉండగా, పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించి అమిత్ షా చేసిన ప్రకటనపై కూడా వేణుగోపాల్ స్పందించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానం నోటీసును తిరస్కరించడంపై వేణుగోపాల్ మండిపడ్డారు.

పోలాండ్‌లో తీవ్ర రాజ్యాంగ సంక్షోభం..

మొదటిపేజీ తరువాయి..

న్యాయమూర్తి అన్నా కార్విన్–పియోట్రోవ్‌స్కా.. అధ్యక్షుడు శ్వియెచ్‌కోవ్‌స్కీని, ఆయన డిప్యూటీని నెల రోజుల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. తానే తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అయితే, న్యాయస్థానం అధికారిక సోషల్ మీడియా ఖాతా ఈ చర్యను "తిరుగుబాటు"గా అభివర్ణించడంతో గందరగోళం మొదలైంది. కొందరు నిరసనకారులు "టస్క్ ఒక ద్రోహి" అంటూ నినాదాలు చేశారు. 2015 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న లా అండ్ జస్టిస్ పార్టీ, రాజ్యాంగ న్యాయస్థానంలో తమకు అనుకూలురైన వారిని న్యాయమూర్తులుగా నియమించింది. ఇది న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీయడమేనని యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో పాటు దేశంలోని విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. పోలాండ్ న్యాయస్థానం స్వతంత్రంగా లేదని యూరోపియన్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ కూడా గతంలోనే తీర్పు చెప్పింది. 2023లో డొనాల్డ్ టస్క్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, దేశంలో చట్టబద్ధ పాలనను (రూల్ ఆఫ్ లా) పునరుద్ధరిస్తామని ప్రకటించింది. అయితే లా అండ్ జస్టిస్ పార్టీకి అనుకూలుడైన దేశాధ్యక్షుడు కరోల్ నవ్‌రాకీ, ప్రభుత్వ సంస్కరణలను అడ్డుకుంటున్నారు. పార్లమెంట్ ఆమోదించిన పలువురు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారాన్ని ఆయన నిలిపివేశారు. మరోవైపు, శ్వియెచ్‌కోవ్‌స్కీ కూడా కొత్త న్యాయమూర్తులను కేసులు విచారించకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఈ సంక్షోభం నడుమ సెనెగల్ పర్యటనకు వెళ్లిన అధ్యక్షుడు నవ్‌రాకీ, తన పర్యటనను మధ్యలోనే రద్దు చేసుకుని వెనక్కి వచ్చారు. "ఇలాంటి సమయంలో దేశాధ్యక్షుడు పోలాండ్‌లోనే ఉండాలి" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ ఘటనపై ప్రధాని డొనాల్డ్ టస్క్ స్పందిస్తూ "చట్టబద్ధ పాలనను పునరుద్ధరించడం మా బాధ్యత. లా అండ్ జస్టిస్ పార్టీ పాలనలోని అరాచకత్వం తర్వాత ఈ ప్రక్రియ కఠినంగా, బాధాకరంగా ఉంటుంది. కానీ మాకు మరో మార్గం లేదు" అని స్పష్టం చేశారు. ఇంతలో, న్యాయశాఖ మంత్రి వాల్‌డెమార్ జ్యూరెక్.. శ్వియెచ్‌కోవ్‌స్కీ, ఆయన డిప్యూటీకి ఉన్న న్యాయపరమైన రక్షణను (ఇమ్యూనిటీ) ఎత్తివేయాలని కోర్టులో అభ్యర్థనలు దాఖలు చేశారు. దీంతో పోలాండ్‌లో రాజకీయ, న్యాయవ్యవస్థల మధ్య పోరు మరింత ముదిరింది.

మోదీ పాలనతో దేశంలో పేదరికం తగ్గింది

మొదటిపేజీ తరువాయి..

ఈక్విటీ బ్రీఫ్ గణాంకాలను ఉటంకిస్తూ ఆయన శనివారం కీలక ప్రకటన విడుదల చేశారు. 2011 నుంచి 2023 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా ఏకంగా 49.6 కోట్ల మంది భారతీయులు దిగువ–మధ్యతరగతి పేదరిక రేఖ నుంచి బయటపడ్డారని, దీంతో దేశంలో పేదరిక రేటు 57.7 శాతం నుంచి 16.1 శాతానికి భారీగా తగ్గిందని తెలిపారు. అలాగే రోజుకు 3 డాలర్ల ఆదాయ పరిమితితో లెక్కించే తీవ్ర పేదరికం 27.1 శాతం నుంచి కేవలం 2.6 శాతానికి పడిపోయి, దాదాపుగా కనుమరుగయ్యే దశకు చేరిందని అన్నారు.ఈ గణాంకాలు కేవలం కాగితాలకే పరిమితం కాలేదని, దేశంలోని ప్రతి పౌరుడి ఇంట్లో ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో 99.9 శాతం ఇళ్లకు విద్యుత్ సౌకర్యం లభించిందని, 2019 నాటికే గ్రామీణ పారిశుద్ధ్యం 100 శాతానికి చేరిందని వివరించారు. ఉజ్వల పథకం ద్వారా దాదాపు ప్రతి కుటుంబానికి ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ అందిందని, జల్ జీవన్ మిషన్ కింద 82 శాతానికి పైగా గ్రామీణ గృహాలకు నల్లా నీరు చేరుతోందని గుర్తుచేశారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ద్వారా 57 శాతానికి పైగా ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు, 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు. 2017 నుంచి 2023 మధ్య దేశంలో 13.4 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడ్డాయని, ఇది పని చేయగల వయస్సున్న జనాభా పెరుగుదల కంటే రెండింతలు అధికమని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు మునుపెన్నడూ లేని రీతిలో ఉపాధి రంగంలోకి అడుగుపెట్టి లక్షలాది కుటుంబాలకు అదనపు ఆదాయాన్ని సమకూరుస్తున్నారని చెప్పారు. సామాన్యుల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తూ.. నవంబర్ 9 నుంచి 487 రకాల కేన్సర్ నిరోధక మందుల బ్రాండ్ల ధరలను తగ్గించామని, వీటిలో 276 రకాల మందుల ధరలు 50శాతం నుంచి 90శాతం వరకు తగ్గాయని తెలిపారు. దీనివల్ల బాధితులకు ఏటా సుమారు రూ. 2,500 కోట్ల వరకు ఆదా కానుందన్నారు. ఈ చారిత్రక మార్పు దానంతటదే రాలేదని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత, సంకల్పం, అవిశ్రాంత శ్రమ వల్లే సాధ్యమైందని కిషన్ రెడ్డి కొనియాడారు. స్వచ్ఛ భారత్, సౌభాగ్య, ఉజ్వల, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలను మిషన్ మోడ్‌లో నడిపించి, ఎలాంటి లీకేజీలు, దళారులు లేకుండా చివరి లబ్ధిదారుడి వరకు ప్రయోజనాలు అందేలా చేశారని వివరించారు.గత కాంగ్రెస్ పాలనతో పోలిస్తే నేటి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. 2014లో కాంగ్రెస్ దిగిపోయే నాటికి గ్రామీణ పారిశుద్ధ్య కవరేజ్ కేవలం 38.7 శాతంగా, గ్యాస్ కనెక్షన్లు 55.9 శాతంగా మాత్రమే ఉన్నాయని గుర్తుచేశారు. తరతరాలుగా కాంగ్రెస్ పార్టీ గరీబీ హటావో అంటూ బోగస్ నినాదాలతో కోట్ల మంది ప్రజలను కనీస సౌకర్యాలకు దూరం చేసిందని విమర్శించారు. మోదీ నినాదాలు ఇవ్వలేదని, నిజమైన అభివృద్ధిని చేసి చూపించారని స్పష్టం చేశారు. మోదీ పేదరికాన్ని పుస్తకాల్లో చదివి తెలుసుకోలేదని, స్వయంగా అనుభవించి ఎదిగారని కిషన్ రెడ్డి తెలిపారు. వంటింట్లో పొగతో అల్లాడే తల్లి బాధ, తాగునీటి కోసం మైళ్ల దూరం నడిచే ఆడబిడ్డల వేదన, మందులు కొనలేని నిరుపేద కుటుంబాల ఆవేదనను దగ్గరుండి చూసిన నేత కాబట్టే వాటి నిర్మూలనకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.

జీఎస్ఎల్‌వీ-ఎఫ్18 ప్రయోగం సక్సెస్..

మొదటిపేజీ తరువాయి..

జీఎస్ఎల్‌వీ–ఎఫ్18ను విజయవంతంగా ప్రయోగించినందుకు ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు నా హృదయపూర్వక అభినందనలు. భారతదేశ స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ అయిన 'నావిక్' ను మరింత పటిష్టం చేయడంలో ఈ మిషన్ ఒక కీలక ముందడుగు. మెరుగైన సాంకేతిక సామర్థ్యాలతో రూపొందించిన ఎన్‌వీఎస్–03 ఉపగ్రహం.. కీలక రంగాల్లో దేశ స్వయం సమృద్ధిని పెంచడంతో పాటు ప్రజలకు నావిగేషన్ సేవలను సమర్థంగా అందించేందుకు దోహదపడుతుంది. భారత అంతరిక్ష శాస్త్రవేత్తల నిబద్ధత, మేధోశక్తి దేశాన్ని ఎల్లప్పుడూ గర్వపడేలా చేస్తున్నాయి" అని ప్రధాని కొనియాడారు. భారత ప్రాంతీయ ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ సేవల నిరంతరాయ కొనసాగింపు కోసం ఇస్రో రూపొందిస్తున్న నెక్స్ట్–జనరేషన్ సిరీస్‌లో ఎన్‌వీఎస్–03 మూడో ఉపగ్రహం. ఈ ఉపగ్రహంలో విదేశాల నుంచి సేకరించిన అటామిక్ క్లాక్‌లతో పాటు, ఇస్రో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన రుబీడియం అటామిక్ క్లాక్‌ను సైతం అమర్చారు. ప్రస్తుతం నావిక్ వాడుతున్న ఎల్5 , ఎస్–బ్యాండ్ సిగ్నల్స్‌తో పాటు, ఈ ఉపగ్రహం ద్వారా పౌర సేవల కోసం ప్రత్యేకంగా 'ఎల్1' ఫ్రీక్వెన్సీ సిగ్నల్‌ను కూడా ప్రవేశపెట్టారు. ఈ సిగ్నల్ ద్వారా భారతదేశ భూభాగంతో పాటు సరిహద్దుల చుట్టూ సుమారు 1,500 కిలోమీటర్ల మేర స్పష్టమైన నావిగేషన్ సేవలు అందుతాయి. ముఖ్యంగా ఆధునిక స్మార్ట్‌ఫోన్లు, వేరబుల్ పరికరాలు, జీపీఎస్ ఆధారిత సివిలియన్ డివైజ్‌లకు నావిక్ మరింత అనుకూలంగా మారనుంది.

రామాంతపూర్ పెద్ద చెరువు వద్ద కూల్చివేతలు

మొదటిపేజీ తరువాయి..

క్రమం తప్పకుండా పన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని వారు తెలిపారు. గత మూడు రోజులుగా అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలోనే తాము హైకోర్టును ఆశ్రయించామని బాధితులు వివరించారు. ముందుగా చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను స్పష్టంగా నిర్ణయించాలని, ఆ తర్వాతే చట్టపరమైన తమ భూములపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలోనూ ఇదే చెరువు పరిధిలో కూల్చివేతలు చేపట్టి, కొంత భూమిని పునరుద్ధరణ పనుల కోసం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కార్యాలయం, PIU డివిజన్ నల్గొండ
Lr.No. D3/Tenders/11/2026-27/DPRENLG సంక్షిప్త టెండర్ ప్రకటన తేది: 28.10.2026
నల్గొండ జిల్లా, PIU నల్గొండ డివిజన్‌లోని నల్గొండ పట్టణంలో (6) పనుల కొరకు మొత్తం అంచనా వ్యయం రూ.41.00 లక్షలతో దిగువ సంతకందారు టెండర్‌ను ఆహ్వానించారు. దరఖాస్తు చివరి తేదీ: 03.11.2026, టెండర్ షెడ్యూళ్ళు జారీ చేయు తేదీ: 04.11.2026, టెండర్ల స్వీకరణకు ప్రారంభ తేదీ: 04.11.2026. మరిన్ని వివరాల కోసం సంప్రదించండి. నల్గొండ DPRE PIU కార్యాలయం, (ZPP కాంప్లెక్స్, 2వ అంతస్తు), మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా, నల్గొండ పట్టణం.
సం/- జిల్లా P.R. ఇంజనీర్, P.I.U.: నల్గొండ.
DIPR.NO.12843-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 31.10.2026

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా
- కలెక్టరేట్‌లో ఘనంగా ఐక్యతా దినోత్సవ వేడుకలు





నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) : సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. భారత తొలి ఉప ప్రధాని, మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అధికారులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి పటేల్ అని కొనియాడారు. అధికారులు, సిబ్బంది అంతా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని తెలిపారు.

ఈ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వర్క్‌బుక్‌ను ఆవిష్కరించిన డీఈవో చంద్రయ్య

వర్క్ బుక్ తయారు చేసిన రేండ్లగూడ ఉపాధ్యాయురాలు



జన్నారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లోని అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం రెండవ తరగతి విద్యార్థుల ఆంగ్ల భాషా రెమిడియల్ తరగతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వర్క్‌బుక్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి పి. చంద్రయ్య ఆవిష్కరించారు.మండలంలోని రేండ్లగూడ ఎంపీయూపీఎస్‌కు చెందిన ఉపాధ్యాయురాలు గుండ శ్రీలత ఈ వర్క్‌బుక్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. ఈ సందర్భంగా డీఈవో చంద్రయ్య మాట్లాడుతూ... విద్యార్థుల ఆంగ్ల భాషా నైపుణ్యాలను మెరుగుపరచడంలో, రెమిడియల్ బోధనలో ఈ వర్క్‌బుక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు, ఎఫ్ఎల్ఎన్ (ఖీూచీ) లక్ష్యాల సాధనకు ఇటువంటి బోధనా సామగ్రి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యసన స్థాయిని గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక బోధనా పద్ధతులను అవలంబించాలని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు తమవంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎం. భరత్ కుమార్, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ ఎం. విజయలక్ష్మి, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ ఎ. రాజ్ కుమార్, ఎఫ్ఎల్ఎన్ టీమ్ లీడర్ ఎస్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెమిడియల్ వర్క్ బుక్ రూపొందించిన గుండ శ్రీలతను మండల విద్యాధికారి జన్నారం బి. రాజేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి. రాజన్న, నడిమెట్ల విజయ్ కుమార్ అభినందించారు.

గుండి బ్రిడ్జి పనులకు కాంగ్రెస్ హయాంలోనే బీజం

- పదేళ్లు అధికారంలో ఉండి పూర్తి చేయలేక పోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు విమర్శలా?
- ఎమ్మెల్యే కోవ లక్ష్మి వ్యాఖ్యలు అవాస్తవం
- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



ఆసిఫాబాద్, అక్టోబర్ 31 ప్రజా జ్యోతి : గుండి బ్రిడ్జి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వమే బీజం వేసిందని, గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేయలేకపోయిందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క విమర్శించారు. గుండి బ్రిడ్జి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదంటూ ఎమ్మెల్యే కోవ లక్ష్మి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని ఖండించారు. శనివారం జిల్లా పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గుండి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన సమయంలో అప్పటి పరిస్థితుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేసి వెళ్లిపోయారని గుర్తుచేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు పాలించినా బ్రిడ్జి నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయిందని ప్రశ్నించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కూడా పూర్తి కాలేదని, అప్పుడే ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. గతంలో మంత్రి సీతక్క గుండి బ్రిడ్జి ప్రాంతాన్ని సందర్శించి నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం నిధులు మంజూరు చేస్తామని చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తుందని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నాణ్యతతో ప్రజలకు ఉపయోగపడేలా ఉన్నాయని, బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి నేడు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. గత పదేళ్లలో చేయలేని పనులపై సమాధానం చెప్పకుండా ప్రస్తుత ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని సుగుణక్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్, మండలాల అధ్యక్షులు రాపర్తి మురళి, ఇమ్రాన్, సుజాహిద్ ఖాన్, రమేష్ జాదవ్, కిషన్ గౌడ్, చునర్కర్ మహేష్, డీసీసీ కార్యవర్గ సభ్యులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవ..

ఇద్దరు పోలీసు ఉద్యోగులకు ఘన సన్మానం



నిర్మల్ టౌన్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : పోలీసు శాఖలో నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించి పదవీ విరమణ పొందిన ఎస్ఐ ఎం. హన్మాండ్లు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. జ్యోతిరామ్‌లను నిర్మల్ జిల్లా పోలీసు అధికారులు ఘనంగా సన్మానించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్‌లు పాల్గొని, శాలువాలు, జ్ఞాపికలతో వారిని సత్కరించారు.

41 ఏళ్లపాటు విశేష సేవలు : మామడ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేసిన ఎం. హన్మాండ్లు 01-11-1985న పోలీసు శాఖలో చేరి సుమారు 41 సంవత్సరాలపాటు సేవలందించారు. విధి నిర్వహణలో ప్రతిభకు గుర్తింపుగా ఆరు క్యాష్ రివార్డులు, నాలుగు గుడ్ సర్వీస్ ఎంట్రీలు, రెండు ప్రశంసాపత్రాలతో పాటు 2024లో సర్వీస్ మెడల్ అందుకున్నారు. నిర్మల్ డీఏఆర్‌లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసిన 907 నంబర్ ఎం. జ్యోతిరామ్ 13-12-1984న పోలీసు శాఖలో చేరి నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించారు. తన విధి నిర్వహణలో నాలుగు క్యాష్ రివార్డులు, ఏడు గుడ్ సర్వీస్ ఎంట్రీలు పొందడంతో పాటు 2019లో సర్వీస్ మెడల్, 2024లో బెస్ట్ సర్వీస్ మెడల్ అందుకున్నారు.

ప్రజాసేవలో పోలీసుల త్యాగాలు అభినందనీయం : ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం అనేది నిరంతర బాధ్యతతో కూడుకున్నదని, ప్రజల భద్రత కోసం పోలీసులు పండుగలు, కుటుంబ వేడుకలకు సైతం దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం అంకితభావంతో సేవలందించిన ఇద్దరు ఉద్యోగుల అనుభవం యువ పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. వారి సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తమ అనుభవాలను పంచుకున్నారు. విధుల కారణంగా పండుగలు, పెళ్లిళ్లు, ఇతర కుటుంబ వేడుకలకు హాజరుకాలేకపోయిన సందర్భాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ప్రజల రక్షణ కోసం పోలీసు సిబ్బంది చేసే త్యాగాలతోపాటు, వారి కుటుంబ సభ్యులు కూడా ఎన్నో త్యాగాలు చేస్తారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐలు గోవర్ధన్ రెడ్డి, సమ్మయ్య, ఎస్ఐలు లింబాద్రి, గోపి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. సాయికుమార్, ఉపాధ్యక్షులు ఎం. కృష్ణ (సీఐ), కే. సాయికృష్ణ (ఆర్ఎస్ఐ), జాయింట్ సెక్రటరీ సంతోష్, కోశాధికారి మాధవ్, కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, సాయికిరణ్, వెంకటరమణ, గంగాధర్, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్ భవేశ్ మిశ్రాకు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల సంఘీభావం

- వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ - నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన..





నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) : భైంసా పురపాలక సంఘ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాపై పలువురు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం టీజీఈజేఈసీ, పెన్షనర్ల సంఘం నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసి సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ..

రాష్ట్ర స్థాయిలో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఐఏఎస్ అధికారిగా గుర్తింపు పొందిన కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న అధికారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. భైంసా పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కలెక్టర్‌కు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు ఎల్లవేళలా అండగా ఉంటాయని స్పష్టం చేశారు.

కలెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించినా, అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఈసీ గౌరవాధ్యక్షుడు ఎం.సి. లింగన్న, ఛైర్మన్ వి.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పి.సి. రెడ్డి, టీజీవో ప్రధాన కార్యదర్శి రమేష్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి రవికుమార్, పెన్షనర్ల సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి) : రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయంతో, సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో డిజిటల్ విధానాలను అమలు చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అర్హులైన రైతులందరికీ పారదర్శకంగా అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సమాచారం, గణాంకాల నిర్వహణ ఎంతో కీలకమని, అందువల్ల వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, ఖచ్చితత్వంతో డేటాను నిర్వహించాలని సూచించారు. అగ్రిస్టాక్ ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, ఉద్యానవన శాఖ అధికారి రమణ, డీఆర్డీఓ విజయలక్ష్మి, సీపీఓ గంగారెడ్డి, డీసీఎస్ఓ రాజేందర్, డీవీఏహెచ్ఓ సురేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, ఎల్డీఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగకుంటే రాజకీయ అస్థిరత తప్పదు

రాష్ట్ర చైర్మన్ తాళ్లపెల్లి రాజేశ్వర్



జన్నారం, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) : ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు ద్వారా నాయకులను ఎన్నుకుంటే, ఎన్నుకోబడిన నాయకులు అభివృద్ధిని విస్మరిస్తున్నారని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రాష్ట్ర చైర్మన్ తాళ్లపెల్లి రాజేశ్వర్ అన్నారు.జన్నారం మండల కేంద్రంలోని స్థానిక జ్యోతి గార్డెన్‌లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల భవిష్యత్తు, సామాజిక న్యాయం, మండల సమగ్ర అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నాయకులపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే, గెలిచిన నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు కోరుకున్న అభివృద్ధి జరగడం లేదని అన్నారు. మండలంలో విద్య, వైద్యం పేద ప్రజలకు అందడం లేదని, ఉపాధి లేక యువత తమ భవిష్యత్తును కోల్పోతున్నారని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలకు నాయకులపై నమ్మకం సన్నగిల్లి రాబోయే రోజుల్లో రాజకీయ అస్థిరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి నాయకులు విద్య, వైద్యం, ఉపాధితో పాటు మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయవలసిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు.సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురవుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల వారు ఐకమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకునే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అజ్మీర నందు నాయక్, బీసీ సంఘం నాయకులు కాశెట్టి లక్ష్మణ్, చెట్పల్లి సత్యం,నర్సింహులు, కోడూరు చంద్రయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భరత్ కుమార్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ నాయకులు మోతే పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల ఇన్చార్జి కొండకూరి ప్రభుదాస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ జిల్లా నాయకులు మూల భాస్కర్ గౌడ్, కోడి జుట్టు రాజన్న, మంద రాజేష్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జాడి గంగాధర్, నేతకాని సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణ్, జాడ్ వెంకట్ నాయకులు జోనుగురి మల్లయ్య, సిపిఎం నాయకులు కొండగొర్ల లింగన్న, బుచ్చయ్య, సంజీవ్ ఆదివాసి నాయకులు కాళీ వివిధ కుల సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులను ప్రారంభించిన జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్



ఖానాపూర్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) : ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీ 11వ వార్డులో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాలమేరకు నూతన సిసి రోడ్డు పనులను అవార్డు కౌన్సిలర్ నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన విద్యానగర్ కాలనీలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సహకారంతో మంజూరు అయిన సిసి రోడ్డు పనులను ప్రారంభించామని కాలనీలోఎన్నో రోజుల నుండి రోడ్డు మరమ్మతులకు గురై ప్రజలు వాహనదారులు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారదృశ్య నూతన సిసి రోడ్డును వేయించడం జరిగిందని మున్సిపాలిటీ ప్రతి వార్డులలో కూడా నూతన సిసి రోడ్లను ఎమ్మెల్యే మంజూరు చేస్తున్నారని త్వరలోనే ప్రతి వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. కాలనీవాసులు ఎమ్మెల్యేకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాలు నాయక్ మున్సిపాలిటీ ఎఇ జాడి శ్రీనివాస్ మున్సిపాలిటీ సిబ్బంది సురేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, దివ్యాంగులకు ఉచిత ఆటో సేవ

- మానవత్వం చాటుతున్న ఆసిఫాబాద్ ఆటో డ్రైవర్
- ఆటో డ్రైవర్‌ను అభినందించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి



ఆసిఫాబాద్, అక్టోబర్ 31 ప్రజా జ్యోతి : మానవతా దృక్పథంతో గర్భిణీ స్త్రీలు, దివ్యాంగులకు ఉచిత ఆటో ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న ఆసిఫాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్‌ను ఎమ్మెల్యే కోవ లక్ష్మి అభినందించారు. జిల్లా కేంద్రానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ తన ఆటోలో గర్భిణులు, దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ తన సేవా భావాన్ని చాటుకుంటున్నారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లే సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో ఈ సేవను ప్రారంభించినట్లు ఆటో డ్రైవర్ తెలిపారు. అలాగే దివ్యాంగులు తమ అవసరాల కోసం ప్రయాణించేటప్పుడు ఇతరులపై ఆధారపడకుండా ఉచితంగా ఆటో సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తన ఆటో వెనుక 'జై కేసీఆర్' అనే నినాదంతో పాటు ఉచిత సేవకు సంబంధించిన వివరాలను ప్రదర్శించారు. బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి సేవా స్ఫూర్తితోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆటో డ్రైవర్‌ను అభినందించారు. ఆయన అందిస్తున్న సేవలపై స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో.. అచలాపూర్ భక్తుల పూజలు.....



బెజ్జూర్ అక్టోబర్31 (ప్రజా జ్యోతి) : బెజ్జూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో మహిళా భక్తులు శ్రీ లలిత సహస్రనామ స్తోత్రాలు పారాయణం చేశారు. తెల్లవారుజామునే ఆలయానికి భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం లలిత సహస్ర నామ స్తోత్రాలు పారాయణం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని అచలాపూర్ భక్తులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతి పురాతనమైన మొట్టమొదటి శ్రీ రంగనాయక స్వామి మహిమగల ఏకైక ఆలయమని తెలుసుకొని వచ్చినట్లు భక్తులు తెలిపారు. ఆలయంలో పూజలు చేయడం స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని భక్తులు తెలిపారు. దర్శనానికి వచ్చిన అచలాపూర్ భక్తులకు శ్రీ రంగనాయక స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగేడి పల్లి మహేష్ ఆలయ చరిత్ర వివరించారు. ఆలయాల్లో ఉత్సవ కార్యక్రమాలు చేసినా మాకు సమాచారం అందించండి అని కోరారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అధ్యక్షుడు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఎమ్మెల్యే అండ.. రూ.5 వేల ఆర్థిక సహాయం

దండేపల్లి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : మండలంలోని తాళ్లపేట గ్రామానికి చెందిన బోయిని చంద్రయ్య (70) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.

?ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే తరపున రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల దుర్గ ప్రసాద్, నిహాల్ ఖాన్, సందేల తిరుపతి, ఎల్లయ్య, కోవ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ముమ్మరంగా పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం

-సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళులు అర్పించిన బిజెపి నేతలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మున్సిపాలిటీలోని 14 వ వార్డు నేతాజీ నగర్ లో భారతీయ జనతా పార్టీ అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య ప్రారంభించారు. పట్టణంలోని అన్ని వార్డులలో ముఖ్య నాయకులు అంత కలిసి పట్టభద్రుల ఓటరు నమోదును పెద్ద ఎత్తున చేసే విధంగా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బిజెపి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య గారు హాజరై మాట్లాడుతూ దేశ స్వాతంత్రం అనంతరం భారతదేశ తొలి ప్రధానిగా హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహించి 560కి పైగా సంస్థానాలను భారతదే



శంలో విలీనం చేసి దేశా ఐక్యతకు విశేషాలు కృషి చేశారని పేర్కొన్నారు. హైదరాబాదు సంస్థానం దేశంలో విలీనం కావడం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సాహసోపేత నిర్ణయం కృషి వలె సాధ్యమైందని, ఆయన పరిపాలన దక్షత దృఢమైన నాయకత్వం దేశ సమగ్రత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొండయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కర్ని స్వామి,జిల్లా నాయకులు కావలి వెంకటేష్ దేవరింటి నరసింహారెడ్డి,సుకన్య శేఖర్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిలు నరేందర్,అశోక్,కౌన్సిలర్లు పికె నరసింహ,టప్ప కృష్ణ బిజెపి నాయకులు సూర్య ఆంజనేయులు,విద్యాసాగర్, , రంకుల ఆంజనేయులు,రఘువీర్,జిల్లా బీజేవైఎం నాయకులు మహేష్ సాగర్, బ్యాటరీ రాజు,లక్ష్మణ్ విజయ్ కృష్ణ, ఆంజనేయులు,అనిత,రాధిక,రవి, భరత్,, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

కృష్ణా అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)

ముడుమాల: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాలలో సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు దండు శేఖర్ గారు భారత ఉక్కు మనిషి, భారత రత్న, భారత దేశ తొలి ఉప ప్రధాని, భారత జాతి ఐక్యతకు మూల కారకులు శ్రీ సర్దార్ వల్లాభాయ్ పటేల్ గారి జయంతిని



పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి, వారు భారత దేశానికి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులంతా చిన్నతనం నుండే దేశ సమైక్యతా భావాలను ఏర్పరచుకొని దేశ సేవకు పాటు పడాలని పిలిపిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి,రవికుమార్,పద్మావతమ్మ,మహేశ్వరి,రేణుక,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని నివాళులు అర్పించారు.

పుల్లూరులో యూపీఎస్ పాఠశాల సందర్శన.. అంగన్వాడీలో డిజికిడ్స్ డిజిటల్ విద్యను ప్రారంభించిన

ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు

ఆలంపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే విజయుడు పర్యటించారు. ఈ సందర్భంగా యూపీఎస్





పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం డిజికిడ్స్ డిజిటల్ విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రొజెక్టర్లు, ధ్వనివర్ధక పరికరాలు, డిజిటల్ విద్యా సామగ్రి ద్వారా చిన్నారులకు ఆటపాటలతో కూడిన ఆధునిక విద్యను అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రీ ట్రీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఆలంపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



శనివారం అయిజ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కుతో పాటు బాధ్యత అని, ఓటు ప్రజల సమస్యలను ప్రశ్నించే వజ్రాయుధమని పేర్కొన్నారు. ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు రావాల్సిన హక్కుల సాధన కోసం, ప్రభుత్వాల పనితీరును ప్రశ్నించేందుకు ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని అన్నారు.

నేటి నుంచి క్రిష్ణా రైల్వే స్టేషన్ లో వందే భారత్ రైలు సేవలు ప్రారంభం

-కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు మఖ్తల్ ప్రజల తరపున కృతజ్ఞతలు

-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లాలో గల మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణా రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల ప్రయాణికులకు అత్యంత వేగవంతమైన,సౌకర్యవంతమైన ప్రయాణ సదుపాయం కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కృష్ణా రైల్వే స్టేషన్

మీదుగా సరికొత్త బెంగళూరు – ముంబై వందే భారత్ స్లీపర్ రైలు సేవలు నేటి నుంచి ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టింది. వందే భారత్ రైలు ప్రతిరోజు రాత్రి 7:40 నిమిషాలకు క్రిష్ణా రైల్వే స్టేషన్ కు చేరుకుని 7: 50 నిమిషాలకు బయలుదేరనుంది. మఖ్తల్ నియోజకవర్గంలో క్రిష్ణా రైల్వే స్టేషన్ నవంబర్ 1 నుంచి మరో ప్రత్యేకతను సంతరించుకొని వందే భారత్ రైలు సేవలను ప్రారంభించుకోవడం అనేది ఈ ప్రాంత ప్రజలు సంతోషించదగ్గ



విషయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి అన్నారు. దక్షిణ భారతదేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్ బెంగళూరు నుంచి క్రిష్ణా మీదుగా ముంబైకి సేవలను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని ఆయన తెలిపారు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక సదుపాయాలతో కూడిన మెరుగైన రైలు రవాణా సౌకర్యం అందుబాటులోకి రానున్నట్లు ఆయన తెలిపారు. వందే భారత్ రైలు సేవలు క్రిష్ణా రైల్వే స్టేషన్ లో ప్రారంభం అయ్యేందుకు విశేష కృషి చేసిన స్థానిక ఎంపీ డీకే అరుణమ్మతో పాటు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఈ సందర్భంగా మక్తల్ ప్రాంత ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మఖ్తల్ ప్రాంత ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని వారి ప్రయాణాలను సుఖాంతం చేసుకోవాలని ఆయన కోరారు.

చేనేత సంక్షేమ పథకాలకు నిధుల కొరత.. నేతన్నల కుటుంబాల్లో ఆందోళన!

- ట్రిప్ట్ నిధి, నేతన్న భరోసా, నేతన్న బీమా బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- ఎల్నినో ప్రభావం.. పెరిగిన రేషం ధరలు.. కరువుతో కుదేలవుతున్న చేనేత రంగం

ఆలంపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

చేనేత కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల ఆర్థిక భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు నిధుల కొరత వెంటాడుతోంది. నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన



ట్రిప్ట్ నిధి, నేతన్న భరోసా, నేతన్న బీమా పథకాలు ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోకపోవడంతో చేనేత కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పథకాలు ఉన్నప్పటికీ వాటికి సరిపడా నిధులు విడుదల కాకపోవడంతో కార్మిక కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని పరిస్థితి నెలకొంది.

అదేవిధంగా.ఇప్పటికే కరువు పరిస్థితులతో సతమతమవుతున్న జోగులాంబ గద్వాల జిల్లాలోని చేనేత కార్మికులకు ఎల్నినో ప్రభావం మరింత భారంగా మారింది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు, మగ్గానికి అవసరమైన పట్టు (రేషం) ధరలు విపరీతంగా పెరగడంతో నేతన్నల జీవనం దుర్భరంగా మారుతోంది. మగ్గం నడిపినా కుటుంబ అవసరాలు తీర్చలేని పరిస్థితుల్లో కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

(ట్రిప్ట్ నిధి పథకం.. ప్రభుత్వ వాటా కోసం ఎదురుచూపులు)

చేనేత కార్మికుల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో 2025 మార్చిలో రెండేళ్ల కాలపరిమితితో ట్రిప్ట్ నిధి పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద కార్మికులు తమ ఆదాయంలో 16 శాతం మొత్తాన్ని నిర్దేశిత ఆర్డీ–1 ఖాతాలో జమ చేస్తూ వస్తున్నారు. కార్మికులు పొదుపు చేసిన మొత్తానికి ప్రభుత్వం తన వాటాను జమ చేయడం ద్వారా వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించాల్సి ఉంది.

అదేవిధంగా

అయితే కార్మికులు 20 నెలలుగా తమ వాటా జమ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం తన వాటాను మాత్రం రెండు నెలలకు మాత్రమే జమ చేసినట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2025 మార్చి నుంచి 2027 మార్చి వరకు రెండేళ్ల కాలపరిమితి కలిగిన ఈ పథకంలో ప్రభుత్వ వాటా బకాయిలు భారీగా పేరుకుపోవడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొంది.ప్రభుత్వం వెంటనే స్పందించి ట్రిప్ట్ నిధి పథకానికి సంబంధించిన పెండింగ్ వాటాను విడుదల చేసి, కార్మికుల ఆర్డీ–2 ఖాతాల్లో జమ చేయాలని నేతన్నలు కోరుతున్నారు. (నేతన్న భరోసా.. మూడు నెలలకే పరిమిత మైన ప్రయోజనం)

చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో 2024 జనవరి నుంచి నేతన్న భరోసా పథకాన్ని అమలు




చేస్తున్నారు. ఈ పథకం ద్వారా కార్మికులకు అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలు వారి ఖాతాల్లో జమ కావాల్సి ఉంది.అయితే ఇప్పటివరకు కేవలం మూడు నెలలకు మాత్రమే ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు జమ చేసినట్లు కార్మికులు చెబుతున్నారు. మిగిలిన నెలలకు సంబంధించిన ప్రయోజనాలు అందకపోవడంతో నేతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే.చేనేత రంగాన్ని ఆదుకోవాల్సిన సమయంలో పథకాల నిధులు నిలిచిపోవడం కార్మిక కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. ప్రభుత్వం వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి, నేతన్న భరోసా పథకాన్ని నిరంతరాయంగా అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు.

(నేతన్న బీమా.. ప్రీమియం చెల్లింపులు లేక నిలిచిన భీమా)

చేనేత కార్మికుల కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక రక్షణ కల్పించేందుకు నేతన్న బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద అర్హులైన చేనేత కార్మికులు మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందించాల్సి ఉంటుంది. అయితే ఇన్సూరెన్స్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బీమా ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడంతో ఈ పథకం అమలులో సమస్యలు తలెత్తినట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆగస్టు తర్వాత మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు బీమా పరిహారం అందడంలో ఇబ్బందులు ఎదుర వుతున్నాయని చెబుతున్నారు. అదేవిధంగా కార్మికుల కుటుంబాలకు అత్యంత కీలకమైన ఈ పథకం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి సంవత్సరం చెల్లించాల్సిన బీమా ప్రీమియంను సకాలంలో చెల్లించాలని నేతన్నలు డిమాండ్ చేస్తున్నారు. బీమా పరిహారం అందకపోతే ఆపదలో ఉన్న కుటుంబాలు మరింత ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

(ఎల్నినో ప్రభావం.. పెరిగిన ధరలతో కుదేలవుతున్న నేతన్నలు)

జోగులాంబ గద్వాల జిల్లాలో చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఎల్నినో ప్రభావంతో నెలకొన్న కరువు పరిస్థితులు, ఉపాధి అవకాశాలపై పడుతున్న ప్రభావం చేనేత కార్మికుల జీవితాలను మరింత కష్టాల్లోకి నెట్టేస్తోంది. అలాగే.మరోవైపు మగ్గానికి అవసరమైన రేషం ధరలు పెరగడం, నిత్యావసర వస్తువుల ధరలు అందనంత ఎత్తుకు చేరడంతో కార్మికుల ఆదాయం కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదు. అప్పులు చేసి ముడిసరుకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. తయారైన చీరలకు ఆశించిన ధర లభించకపోవడం కూడా నేతన్నల ఆర్థిక ఇబ్బందులను మరింత పెంచుతోంది. అదేవిధంగా చేనేత వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న కార్మిక కుటుంబాలు ప్రభుత్వ



సంక్షేమ పథకాలపై ఆశలు పెట్టుకున్నాయి. అయితే పథకాల నిధులు సకాలంలో అందకపోవడంతో వారి ఆశలు ఆవిరవుతున్నాయి.

(ప్రభుత్వం వెంటనే స్పందించాలి.. నేతన్న కుటుంబాలను ఆదుకోవాలి)

చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలని కార్మికులు కోరుతున్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, చేనేత జౌళి శాఖ మంత్రి, చేనేత కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుని చేనేత కార్మికుల పరిస్థితిని సమీక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ట్రిప్ట్ నిధి పథకానికి సంబంధించిన ప్రభుత్వ వాటా బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నేతన్న భరోసా పథకం పెండింగ్ ప్రయోజనాలను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, నేతన్న బీమా పథకానికి అవసరమైన ప్రీమియం చెల్లింపులు పూర్తి చేసి అర్హులైన కుటుంబాలకు బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అలాగే చేనేత రంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన నిధులను సకాలంలో విడుదల చేయాలని కోరుతున్నారు. అదేవిధంగాచేనేత కార్మికుల సంక్షేమం అంటే కేవలం ఒక వృత్తిని కాపాడటం మాత్రమే కాదు.. తరతరాలుగా వస్తున్న చేనేత కళను, దానిపై ఆధారపడిన కుటుంబాల జీవనాధారాన్ని కాపాడటం కూడా. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నేతన్నల సమస్యలను పరిష్కరించి, వారి కుటుంబాల్లో ఆర్థిక భరోసా కల్పించాలని చేనేత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బైక్ ప్రమాదంలో మృతి చెందిన కిరణ్ కుటుంబాన్ని పరామర్శించిన

ఆలంపూర్ నియోజకవర్గ శాసన సభ్యుడు విజయుడు

ఆలంపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ నియోజకవర్గం మల్దకల్ మండలం శేషంపల్లి సమీపంలో నిన్న జరిగిన బైక్ ప్రమాదంలో మృతుల సంఖ్య మూడుకు చేరింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం లో చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన పెయింటర్ కిరణ్ (24) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. కిరణ్ మృతి విషయం తెలుసుకున్న ıఅలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మనోధైర్యం కల్పించి, పోస్టుమార్టం ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా



శేషంపల్లి బైక్ ప్రమాదంలో మూడో యువకుడు కిరణ్ మృతి

మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించిన అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు

ఆలంపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ నియోజకవర్గం మల్దకల్ మండలం శేషంపల్లి సమీపంలో జరిగిన బైక్ ప్రమాదంలో మృతుల సంఖ్య మూడుకు చేరింది. ★ప్రమాదంలో తీవ్రంగా గాయపడి



కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్న తాండ్రపాడుకు చెందిన పెయింటర్ కిరణ్ (24) శుక్రవారం రాత్రి మృతి చెందాడు.కిరణ్ మృతి విషయం తెలుసుకున్న అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు వెంటనే స్పందించి, మృతుడి కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తనవంతుగా రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలి....

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ముఖ్య అతిథి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి,స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్

ఆలంపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని మహబూబ్ నగర్ – హైదరాబాద్ – రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై నిర్వహించిన కేటీ దొడ్డి,ధరూర్ మండల స్థాయి పార్టీ శ్రేణుల సమావేశానికి హాజరై, పట్టబద్రుల ఓటర్ నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కల్లో అందరూ కష్టపడి పనిచేస్తే బీఆర్.ఎస్ అభ్యర్థి విజయం ఖాయమని వారు స్పష్టం చేశారు.అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ప్రతి



పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. అలాగే పార్టీ శ్రేణులు మహబూబ్ నగర్ – హైదరాబాద్ – రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో జరగబోయే ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా బీఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా కృషి చేయాలని, ప్రతి పట్టభద్రుడిని కలిసి ఓటు అభ్యర్థించాలని కోరారు. అలాగే.పట్టబద్రులు ఉచితంగా నమోదు చేసుకునేందుకు నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాలలో ఉచిత ఓటర్ నమోదు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి, బిఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జి.రాఘవేంద్ర రెడ్డి,ప్రతాప్,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,చక్రీధర్ రెడ్డి,రాజారెడ్డి,బీచుపల్లి,మోనేష్ మరోజు,సి.కె.రంగన్న,జాంపల్లి భరత్ సింహారెడ్డి,శేఖర్ నాయుడు, గాజుల కృష్ణారెడ్డి,శ్రీరాములు,లక్ష్మా రెడ్డి,డ్యాం శీను,ముని మౌర్య,మునిరెడ్డి,వీరేష్ గౌడ్,మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పట్టబద్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పట్టపగలే వెలుగుతున్న స్ట్రీట్ లైట్లు - విద్యుత్ వృధా, పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు

ఆలంపూర్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హీరో హోండా షోరూం నుండి జమ్మిచెడు వరకు ఉన్న ప్రధాన రహదారిపై ఉన్న హై మాస్ట్



లైట్లు మరియు సెంట్రల్ లైటింగ్ సిస్టం పగటిపూట కూడా ఆన్ లోనే ఉండటం గమనార్హం. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై ఇలా పగటిపూట లైట్లు వెలుగుతూ ఉండటం పల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా

ఒకవైపు విద్యుత్ ఆదా చేయాలని ప్రభుత్వం పిలుపు నిస్తుంటే, మరోవైపు మున్సిపాలిటీ అధికారులు మాత్రం ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటలకే స్ట్రీట్ లైట్లు ఆఫ్ చేయాల్సి ఉండగా, 11 గంటలు అవుతున్న కూడా వెలుగుతూనే ఉండటం అధికారుల పనితీరుకు అద్దం పడుతోందని విమర్శలు వస్తున్నాయి.

ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి పట్టపగలే స్ట్రీట్ లైట్లను ఆఫ్ చేయాలని పట్టణ ప్రజలు సోషల్ మీడియాకు తెలిపారు

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపు



దేవరుప్పుల, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6, 2026 చివరి గడువు అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ ఫారం-18 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దని కోరారు. పట్టభద్రుల ఓటు కేవలం ఎన్నికలకే పరిమితం కాదని, విద్యావంతుల అభిప్రాయాలకు, యువత భవిష్యత్తుకు, నిరుద్యోగుల ఆశలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. విద్య, ఉపాధి, యువతకు అవకాశాలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంత అభివృద్ధి వంటి అంశాలపై పట్టభద్రులు చైతన్యవంతమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధితో పాటు విద్యావంతులు, నిరుద్యోగ యువత ఆకాంక్షలకు ప్రాధాన్యత కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. "మీ ఓటు మీ హక్కు మాత్రమే కాదు.. మీ భవిష్యత్తును నిర్ణయించే శక్తి కూడా" అని పేర్కొంటూ, ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదును పూర్తి చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.

దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలు చిరస్మరణీయం



పర్వతగిరి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలను శనివారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్ను దిలీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జన్ను దిలీప్ మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ భారతదేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆమె ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ మాసాని యాకూబ్, గడ్డం శంకరయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మాసాని సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు మాసాని శ్రీనివాస్, ఒగ్గుమల్ల ప్రశాంత్, గాలి స్వామి, అక్కల అనిల్, తొర్రి వీరయ్య, వెంకన్న, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మాసాని భాస్కర్, మాసాని సాంబయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో కరువుపై కళాకారుడి పాట.. కలెక్టర్ చేతుల మీదుగా సీడీ ఆవిష్కరణ

చౌటపల్లి కళాకారుడు గౌరారపు

డప్పు యుగేందర్ పాటకు జిల్లా అధికారుల ప్రశంసలు



పర్వతగిరి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితులు, నీటి సంరక్షణ ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన కళాకారుడు గౌరారపు డప్పు యుగేందర్ రచించిన ప్రత్యేక పాట సీడీని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, అదనపు కలెక్టర్, డీపీఆర్ఓ ప్రేమలతతో పాటు పలువురు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే వాతావరణ మార్పులు, కరువు పరిస్థితులు, నీటి కొరత వంటి అంశాలను పాట రూపంలో ప్రజలకు చేరవేసేలా యుగేందర్ ఈ పాటను రూపొందించారు. ఈ పాటకు జూపాక శివ గాత్రాన్ని అందించారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి వరంగల్ జిల్లా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళారూపాల ద్వారా సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావచ్చని ఈ పాట ఆవిష్కరణ చాటిచెప్పింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన కళాకారుడు కరువు నివారణ, నీటి సంరక్షణ వంటి ప్రజాప్రయోజన అంశాన్ని పాటగా మలచడం విశేషంగా నిలిచింది.

సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం ఏర్పాటు చేయాలి..

- ప్రధాన కూడలిలో స్థలం కేటాయించాలి..

- బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్..



పరకాల అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వందలాది సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు పునాది వేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన పరకాల పట్టణంలో ఆయన విగ్రహం లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు.

పట్టణంలోని ప్రధాన కూడలిలో అనువైన స్థలాన్ని కేటాయించి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. విగ్రహం ఏర్పాటు ద్వారా భావితరాలకు దేశభక్తి, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని తెలియజేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయ్ కుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జంతిలాల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, పైండ్ల రంజిత్, మార్త భిక్షపతి, కానుగుల గోపీనాథ్, మెంతుల సురేష్, సారంగ నరేష్, కక్కు రాజు, కులనుపాక రేవంత్, సిద్ధు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి..





- **సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు..**
- **దేశ సమగ్రత, ఐక్యతకు ఇద్దరు మహనీయుల సేవలు చిరస్మరణీయం..**
- **డిసిసి అధ్యక్షులు ఇనగాల**

హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42వ వర్ధంతి, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత కోసం ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వందలాది సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి అఖండ భారత నిర్మాణానికి పటేల్ పునాది వేశారని కొనియాడారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన నాయకత్వం కీలకమని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధి కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, బ్యాంకుల జాతీయీకరణ వంటి చర్యలతో సామాజిక, ఆర్థిక రంగాల్లో మార్పులకు కృషి చేశారని తెలిపారు. దేశ ఐక్యత కోసం ఆమె చేసిన త్యాగం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉందని, హనుమకొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్లు, డీసీసీ కమిటీ సభ్యులు, మండల, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు నీరివ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎస్‌పై విమర్శలా?

- **ప్రాజెక్టుల్లో తప్పులుంటే విచారణ జరపండి..**
- **రాజకీయ కక్షతో రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేయొద్దు**
- **కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో హామీల అమలుపై సమాధానం చెప్పాలి**
- **బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బోట్ల మధు**



పర్వతగిరి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, మిషన్ కాకతీయ వంటి ప్రాజెక్టులు, రైతుబంధు, రైతుబీమా పథకాల ద్వారా వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బోట్ల మధు అన్నారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి సాయం అందించడంతో పాటు, రైతు ఏ కారణంతో మరణించినా అంత్యక్రియలకు ముందే రూ.5 లక్షల రైతుబీమా అందించే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తుచేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఏవైనా తప్పులు జరిగితే వాటిని నిరూపించి, పూర్తిస్థాయి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే రాజకీయ కక్షతో ప్రాజెక్టులపై విమర్శలు చేస్తూ తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందకుండా చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టులు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మూడేళ్లపాటు పాలన కొనసాగించిందని విమర్శించారు. గతంలో సాగునీటితో కళకళలాడిన పంట పొలాలు నేడు నీరందక ఎండిపోతున్నాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు నిరంతర విద్యుత్ సరఫరా ఉండగా, ప్రస్తుతం విడతలవారీగా విద్యుత్ సరఫరా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. బీఆర్ఎస్‌ను ప్రశ్నించడం కంటే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతవరకు అమలు చేసిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పాలనపై దృష్టి పెట్టకుండా ఢిల్లీ పర్యటనలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలను సాకుగా చూపుతూ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని రాజకీయ ఆరోపణలతో చెరిపివేయలేరని, తెలంగాణ ప్రజల గుండెల్లో బీఆర్ఎస్‌కు ఉన్న స్థానాన్ని మార్చడం ఎవరి వల్లా కాదని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దిగజారుతున్నా ఆ పార్టీ నాయకులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అభివృద్ధి మా చరిత్ర.. ప్రజల సంక్షేమం మా లక్ష్యం.. తెలంగాణ ఆత్మగౌరవం కోసం మా పోరాటం కొనసాగుతుందని బోట్ల మధు స్పష్టం చేశారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం.. ఉత్సాహంగా ఏక్తా రన్..

- సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి.. - పరుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సీపీ ఎన్. శ్వేత






హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఏజే పెడల్స్ సహకారంతో శనివారం ఏక్తా రన్ నిర్వహించారు. హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ ప్రారంభించి, పాల్గొన్న వారితో కలిసి పరుగు తీస్తూ ప్రోత్సహించారు. 5, 10 కిలోమీటర్ల విభాగాల్లో నిర్వహించిన ఈ పరుగు గోపాలస్వామి ఆలయం వరకు కొనసాగి తిరిగి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకోవడంతో ముగిసింది. కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, వాకర్స్, ఎన్‌సీసీ క్యాడెట్లు, పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జాతీయ ఐక్యత, సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఏక్తా రన్ ద్వారా ప్రజల్లో ఐక్యతా భావంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి, శారీరక దృఢత్వంపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.

అనంతరం పరుగు పోటీల్లోని వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సీపీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు గుణపాఠం చెప్పాలి

- మూడేళ్ల పాలనలో హామీల అమలులో విఫలమైంది..- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి





పరకాల అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రానున్న వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు ద్వారా ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల మండలం నాగారం గ్రామంతో పాటు పరకాల పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో పార్టీ ఇన్‌చార్జి సాంబారి సమ్మారావుతో కలిసి గ్రామాలు, వార్డుల వారీగా ఓటరు నమోదు పురోగతిని సమీక్షించి, నాయకులు, కార్యకర్తల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో 420 హామీలు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. సాగునీరు అందించడంలో విఫలమై ఎల్‌నినోను సాకుగా చూపుతోందని ఆరోపించారు. కాళేశ్వరం, దేవాదుల వంటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి చెందిన తెలంగాణ నేడు సాగునీటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి పట్టభద్రులు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. అభ్యర్థి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సాంబారి సమ్మారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని, గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం తాజా నిబంధనల ప్రకారం తిరిగి నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8వ వార్డులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు..



పరకాల అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా పరకాల పట్టణంలోని 8వ వార్డులో మాజీ కౌన్సిలర్ అడప రామన్న ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓటరు నమోదు చేయించారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 6, 7, 8వ వార్డుల ఎమ్మెల్సీ ఇన్‌చార్జి దుంపేటి నాగరాజు, 8వ వార్డు అధ్యక్షుడు అడప రఘుపతి, 8వ వార్డు ఎమ్మెల్సీ ఇన్‌చార్జి అడప సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ 42వ వర్ధంతి

మడికొండ సంపత్ కుమార్..



పరకాల అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు ఎస్సీ కొత్త కాలనీలో భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ ధైర్యసాహసాలకు, దృఢ సంకల్పానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, దేశ ఆర్థిక అభివృద్ధికి ఆమె విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ ప్రయోజనాలే లక్ష్యంగా సాగించిన ఆమె ప్రస్థానం భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తారు, సీసీ రోడ్ల పనులను ప్రారంభించిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి): మండల కేంద్రమైన దేవరుప్పుల గ్రామ అభివృద్ధిలో భాగంగా నిలిచిపోయిన తారు, సీసీ రోడ్ల పనులను గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పునఃప్రారంభించారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కొత్తవాడ నుండి గుడి చెరువు వరకు తారు రోడ్డు, అక్కడి నుండి బోడబండ తండా వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంతర్గత రోడ్ల నిర్మాణంతో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాణ్యతతో కూడిన రోడ్డును త్వరితగతిన పూర్తి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.

వర్షాకాలంలో ప్రజలకు బురద రోడ్ల నుండి విముక్తి కల్పించేందుకు ఈ పనులు ఎంతగానో దోహదపడతాయని, రోడ్డు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు, అధికారులకు సూచించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, గోడిశాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, గ్రామస్తులు, తండా వాసులు పాల్గొన్నారు.

కే-హబ్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్..



హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : కాకతీయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కే-హబ్ భవన పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం పరిశీలించారు. మూడు అంతస్తుల్లో కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సమీక్షించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కే-హబ్‌ను వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డివిజినల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, ఇతర సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ పరిశీలనలో కే-హబ్ నోడల్ అధికారి ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి, విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి: చిరుమర్తి లింగయ్య

చిట్యాల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి ప్రతి గింజను కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యం తడిసిందని ఆయన ఆరోపించారు.
చిట్యాలలోని ఉరుమడ్ల రోడ్డులో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను తెలుసు కున్నారు.20 రోజులుగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోస్తే పట్టించుకున్న వారు లేరని అన్నారు.గతంలో బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొనుగోళ్లపై ప్రణాళిక బద్ధంగా వ్యవహరించేవారని, కానీ ఈ సర్కారుకు ముందుచూపే లేదని ఆయన విమర్శించారు.దున్నపోతు మీద నీళ్లు పోసిన చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, రైతులు పండించిన కొద్దిపాటి ధాన్యాన్ని కూడా కొనే స్థితిలో లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.గతంతో పోలిస్తే ఈసారి పంట దిగుబడి తగ్గిందని, రైతులు అవస్థలు పడుతున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి గెలిచినప్పటి నుండి ఢిల్లీకి చక్కర్లు



కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో కొట్టడంతోనే సరిపోతుందని, రాష్ట్ర అభివృద్ధిని, రైతుల అవస్థలను పట్టించుకోవడంలేదని విమర్శించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు చిరుమర్తితో తమ బాధను వెలబోసుకున్నారు.ఒక్క అధికారి కూడా కొనుగోలు కేంద్రానికి రాలేదని, వర్షానికి ధాన్యం మొత్తం తడిచిపోయిందని, ఎలాంటి వసతులు ఏర్పాటు చేయలేదని వారు దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్ ఎస్కే షబానా అజీముద్దీన్, బిఆర్ఎస్ నాయకులు జమాన్ల శ్రీనివాస్ రెడ్డి, బొబ్బలి శివ శంకర్ రెడ్డి, జిట్ట బొందయ్య, ఆగు అశోక్ యాదవ్, రుద్రవరం యాదయ్య, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి, కున్నూరు శంకర్, రుద్రారపు కృష్ణయ్య, ఆవుల ఆనంద్, బులుగూరి సైదుల్, జిట్టా శేఖర్, చెరుకు బాలు, మేకల ఉమేష్, మద్ది మధు, సిలువేరు రిశ్వంత్, చింతపల్లి ప్రవీణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉర్సు ఉత్సవాలు

భువనగిరి,అక్టోబర్ 31(ప్రజాజ్యోతి:
)భువనగిరి పట్టణం లోని సమద్ చౌరస్తా వద్ద గల హజరత్ లాల్ షా,వలి బాబా,ఉర్సు ఉత్సవాలలో భాగంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పూల



చాదర్ సమర్పించి ఫాతేహా అనంతరం ఉర్సు ఉత్సవ కమెటీ ఆధ్వర్యంలో ఘనంగా పంఖ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ పంఖ కార్యక్రమం లొ దర్గా ఖాదీమ్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఉర్సు ఉత్సవ కమెటీ సభ్యులు,రఫీఖ్ ఎండీ,ఆదిల్ ఎండీ బాబా ఎండీ జుబేర్,రాషెద్,షకీల్ రెయ్యాన్,ఉమర్ మొఖ్తార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలకు సహకరించి దర్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మున్సిపాలిటీ కమిషనర్ కి,మరియు బందోబస్త్ ఏర్పాటు చేసిన డి ఎస్పీ కి పట్టణ సీఐ కి, అలాగే వివిధ డిపార్ట్మెంట్ ల సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాద ములు తెలిపారు.

రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శంకర్

ఆలేరు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కందుల శంకర్ కి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల



సంఘం ప్రధాన కార్యదర్శిగా పదవి లభించిన సందర్భంగా శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగరావు ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా బీబీనగర్ లక్ష్మణ్, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులుగా పులేపాక విజయ్ కుమార్ , ఆలేరు పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పుల్లూరు రవి తదితరులు ఉన్నారు.

హాలియాలో ఇందిరా గాంధీ వర్ధంతి,పటేల్ జయంతి

హాలియా,అక్టోబర్31(ప్రజా జ్యోతి)
భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి భారత ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శనివారం హాలియా ప్రధాన సెంటర్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను



స్మరించుకున్నారు. దేశ సమగ్రత ఐక్యత కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలను ప్రజా సంక్షేమానికి చేసిన కృషిని కొనియాడారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, చిట్టిపోలు కరుణాసాగర్, మజాహర్ మొహినుద్దీన్,కో ఆప్షన్ సభ్యుడు వర్కాల శేఖర్ రెడ్డి,గడ్డం రమణయ్య,నామిని సుధాకర్,హనుమంతరావు, మాజీ కౌన్సిలర్ తక్కెళ్ళపల్లి సైదులు,ఎడవల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజా సేవలే మనకు గుర్తింపు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి

నల్లగొండ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
శాలిగౌరారం, ఉద్యోగులుగా నిస్వార్థంగా ప్రజలకు చేసే సేవలే శాశ్వతంగా గుర్తుండి పోతాయని నల్లగొండ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి అన్నారు. శాలిగౌరారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బంగారు విజయ్ కుమార్ పదవీ విరమణ వీడ్కోలు సభ శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ విజయ్ కుమార్ 36 ఏళ్ల సర్వీసులో ఎలాంటి మచ్చలేకుండా వివిధ ప్రాంతాల్లో నిజాయితీగా పనిచేసి మండల అభివృద్ధికి పాటుప డ్డారని ప్రశంసించారు. అనంతరం విజయ్ కుమార్-లక్ష్మి దంపతులకు రమాదేవి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి, కట్టంగూర్ ఎంపీడీఓ సలీం, ఎంపీడీఓ అంజన్ రెడ్డి, శాలిగౌరారం, కట్టంగూర్ ఏపీఓలు జంగమ్మ, కడియం రామ్మోహన్, శాలిగౌరారం ఎంఈఓ మందుల సైదులు, ఇంచార్జ్ ఎంపీవో కురిమిళ్ల జయకర్, సూపరిండెంట్ శ్రీనివాస్, ఈసీ నాగారం నరేష్, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు చింత నరేందర్, వెంకన్న, శాంతన్ మహారాజ్,నట్టు వెంకన్న, బట్ట సైదులు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

చిట్యాల అక్టోబర్ 31 ప్రజాజ్యోతి:
రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు విక్రయించి మద్దతు ధర పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల





వీరేశం సూచించారు.శనివారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల,పిట్టంపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం, తెలంగాణ విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, తూకాల్లో ఎలాంటి మోసాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో పాండు, ఏఎంసీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, సింగిల్ విండో చైర్మన్లు సుంకరి మల్లేష్ గౌడ్, ఏనుగు రఘుమా రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, గుత్తా యువసేన అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్న మల్లయ్య, పట్టణ అధ్యక్షుడు ఎద్దులపురి కృష్ణ, గుడిపాటి లక్ష్మీనరసింహ, సర్పంచులు భాను శ్రీ, అందే అండాలు రాములు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న అంగన్‌వాడీ కార్యకర్తకు కిషన్ నాయక్ ఆర్థిక చేయూత

వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత

దేవరకొండ, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి) :
దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండలానికి చెందిన బీఎల్ఓగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త ఎర్ర అలివేలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ మానవతా దృక్పథంతో స్పందించి, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని అలివేలు కుమారుడు ఎర్ర కోటికి అందించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఎర్ర అలివేలు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి సర్పంచ్ కూనరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, వార్డు సభ్యులు కత్తు రమేష్, ఎర్ర వంశీకృష్ణ, రామావత్ దామోదర్ నాయక్, ఎర్ర నరేందర్, శివకుమార్, ఎర్ర సైదులు, ఎర్ర



శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బీర సాగుతో రూ.2.40 లక్షల నికర లాభం

నీటి ఎద్దడిని అధిగమించి ఆదర్శంగా నిలుస్తున్న రైతు గుగులోతు భాస్కర్

డ్రిప్,మల్చింగ్,ట్రెల్లిస్ విధానాలతో అధిక దిగుబడి: సొంత వాహనంలో మార్కెటింగ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
నీటి కొరత,వాతావరణ మార్పులు,అనిశ్చిత వర్షాలను అధిగమిస్తూ ఆధునిక సాగు పద్ధతులతో బీర పంట సాగు చేసి



రూ.2.40 లక్షల నికర లాభాన్ని ఆర్జిస్తూ ఓ రైతు ఆదర్శంగా నిలుస్తున్నాడు.సంప్రదాయ పంటలకు భిన్నంగా ఆలోచించి, తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించవచ్చని నిరూపిస్తు న్నాడు.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం రావులపల్లి ఎక్స్‌రోడ్డుకు చెందిన గుగులోత్ భాస్కర్ తనకున్న 1.50 ఎకరాల్లో బీర సాగు చేపట్టి సత్ఫలితాలు సాధిస్తున్నాడు.

ఆధునిక పద్ధతులతో 20 టన్నుల దిగుబడి:
నీటి వృథాను అరికట్టేందుకు బిందు సేద్యం,నేలలో తేమను కాపాడేందుకు మల్చింగ్,తీగల పెరుగుదలకు ట్రెల్లిస్ విధానాన్ని అమలు చేస్తున్నాడు.ఈ ఆధునిక పద్ధతుల వల్ల తక్కువ నీటితోనే పంటను సమర్థవంతంగా సాగు చేస్తున్నాడు.కలుపు సమస్య తగ్గడంతో పాటు పంట నిర్వహణ,కాయల కోత సులభతరమ య్యాయి. ఇప్పటివరకు 20 టన్నుల బీర దిగుబడి సాధించినట్లు రైతు తెలిపాడు. పంట విక్రయాల ద్వారా రూ.4 లక్షల ఆదాయం రాగా, సాగు ఖర్చులు రూ.1.60 లక్షలు పోనూ రూ.2.40 లక్షల నికర లాభం పొందాడు.

సొంత వాహనంతో మార్కెటింగ్:
పంట సాగుతో పాటు మార్కెటింగ్‌లోనూ భాస్కర్ ప్రత్యేకత చాటుతున్నాడు.బీర కాయలను తన సొంత వాహనంలో వరంగల్



మార్కెట్‌కు తరలించి విక్రయిస్తున్నాడు.దీంతో మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా మార్కెట్‌లో పంటను విక్రయిస్తూ మెరుగైన ధర పొందుతున్నాడు.రవాణా ఖర్చులను సైతం తగ్గించు కుంటున్నాడు.వరి సాగుతో పోలిస్తే కూరగాయల సాగు ద్వారా తరచూ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని చెబుతున్నాడు.నీటి కొరత ఉన్న ప్రాంతాల్లోనూ డ్రిప్, మల్చింగ్, ట్రెల్లిస్ వంటి ఆధునిక పద్ధతులను పాటిస్తూ పంటల వైవిధ్యీకరణ చేపడితే మంచి లాభాలు సాధించవచ్చని తోటి రైతులకు సూచిస్తున్నాడు.నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. బిందు సేద్యం, మల్చింగ్ వంటి ఆధునిక పద్ధతులతో సాగు ఖర్చులు తగ్గించుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని పేర్కొంటున్నారు.

పేదల వైద్యుడిగా ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ కృష్ణ

దేవరకొండ, అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి) :
దేవరకొండ డివిజన్‌లో ప్రముఖ ఎంబీబీఎస్, ఎంఎస్ సర్జన్ డాక్టర్ కృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు ఆయురారో గ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. డాక్టర్ కృష్ణ దేవరకొండ డివిజన్‌లో పేద,



సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ విశేష వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేదలకు అండగా నిలుస్తూ, మానవతా దృక్పథంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. తన వైద్య సేవలు, సేవాభావంతో ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ పేదల వైద్యుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని ప్రశంసించారు.వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా ప్రజలకు సేవ చేసే పవిత్రమైన బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్న డాక్టర్ కృష్ణ సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషి మరెందరికో స్ఫూర్తిదాయక మని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్ర బిక్షపతి, అంకూరి రాజేష్, హన్మంత్, శ్రీను తదితరులు పాల్గొని డాక్టర్ కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇందిరమ్మ త్యాగాలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం



చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి, దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాసు, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు,పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దులపూరి కృష్ణ,జడల చిన్న మల్లయ్య, సీనియర్ నాయకులు పాటి నర్సిరెడ్డి,కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్,బొబ్బలి సందీప,కోనేటి ఎల్లయ్య,జర్రిపోతుల సత్యనారాయణ గౌడ్, నాగిళ్ల సుధాకర్ (కావేరి)కో ఆప్షన్ మెంబర్స్ బెల్లి సత్తయ్య,ఇమ్రాన్ నాయకులు పిషాటి భీష్మారెడ్డి కోనేటి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

చిట్యాల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
చిట్యాల: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవం



ఘనంగా నిర్వహించారు.ముందుగా పుర చైర్ పర్సన్ పందిరి గీత రమేష్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం పటేల్ చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఐక్యతను కాపాడుకోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కమిషనర్ యు.గురులింగం, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొని ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 42వ వర్ధంతి

ఆలేరు అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ 42వ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్



ప్రెసిడెంట్ రఘునాథ రాజు, పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ సుబ్రహ్మణ, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, ఆత్మ డైరెక్టర్ రమేష్, వార్డు సభ్యులు మధు ఉప్పలయ్య మధు చందు ఉదయ్ శేఖర్ ఇస్తారి మల్లేష్ యాదగిరి బాలరాజు అశోక్ యాదగిరి ఉమేష్ నాగరాజు సిద్దులు పాండు రాములు నర్సింలు బోట్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

చిలుకు నాగరాజు జన్మదిన వేడుకలు

ఆలేరు అక్టోబర్ 31(ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుకు నాగరాజు జన్మదిన వేడుకల సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ హాజరై పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య, తదితరులు ఉన్నారు



భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

బాల్కొండ,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 31:
బాల్కొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో శనివారం బాల్కొండ పట్టణ కాంగ్రెస్ శాఖ ఆ ధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వ ర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి స మర్పించ డం జ రిగింది. ఈ సందర్భంగా ఆమె ప్రధానిగా చేసిన పథకాలు సేవల గుర్తు చేసుకొని కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కుందారపు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సంజీవ్ గౌడ్, మండల కార్యదర్శిలు పుప్పల విద్యాసాగర్, పుల్లాయి నవీన్ కుమార్, మండల కార్యదర్శులు దోన్పాల్ సాయన్న,మార పురుషోత్తం, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెసరి వివేక్ ఆనంద్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేక సతీష్, కాంగ్రెస్ నాయకులు మెట్టు అశోక్,నానం నరేష్, గ్రామస్తులు మల్కన్న, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నివాళులు

ఆర్మూర్,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 31:
జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫోటోకి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జి జి



ఫౌండేషన్ చైర్మన్ లయన్ నివేదన్ గుజరాతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని యావత్తు భారతదేశ వ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకుంటారనీ దేశానికి ఆయన చేసిన సేవలు మరవలేవని మహాత్మా గాంధీతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అదేవిధంగా 1918 లో ఖేడా సత్యాగ్రహంలో మరియు 1928 లో బార్డోలి సత్యాగ్రహం లో రైతుల పక్షాన ఆంగ్లేయులతో పోరాటం చేయడం జరిగింది.అదే తరుణంలో ఆయనకు 'సర్దార్' అనే బిరుదు కూడా వచ్చింది.1950 ఆగస్టు15 వ తేదీన మరణించడం జరిగింది.ఆయన జ్ఞాపకార్థం గుజరాత్ రాష్ట్రంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం స్టాట్యూ ఆఫ్ యూనిటీ ని నిర్మించడం జరిగిందని తెలిపినారు.అదే విధంగా ప్రతి ఒక్కరూ దేశ ఐక్యతను కాపాడుతూ మతసామరస్యాన్ని పెంపొందించే విధంగా సోదర భావంతో జీవిస్తూ దేశ అభివృద్ధికి తన వంతు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యావత్తు భారతదేశ ప్రజలందరూ ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరం ఉందని తెలుపుతూ అదేవిధంగా సర్దార్ కు భారత దేశ ఉక్కు మనిషి గా కూడా గౌరవంగా పిలుస్తారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ వెండి బంగారు వర్తక సంఘ అధ్యక్షులు మంచిర్యాల కిషన్,జి జి ఫౌండేషన్ సభ్యులు సంతాని విజయ్, దోండి నారాయణ్ వర్మ, అల్లాపూర్ మహేష్,విజయ్ బొచ్చర్,బేల్దారి శ్రీనివాస్, కోలు శేఖర్,డీజే విశాల్, కర్తన్ నవీన్,పాల శేఖర్, నవీన్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

బాల్కొండ, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 31:
బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ



ఆదర్శ పాఠశాల జాక్ (జాయింట్ యాక్షన్ కమిటీ) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. భోజన విరామ సమయంలో జాయింట్ ఆక్షన్ కమిటీ రాష్ట్ర శాఖ బాధ్యులు,ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలను విద్యాశాఖలో విలీనం చేసి 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, టిజిటిలకు నోషనల్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ప్రమోషన్ కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, సుకుమార్,విజయలక్ష్మి, శ్రావణి,శ్రీకాంత్,శ్రీనివాస్ రాజ్,దత్తు,రేష్మ,రవి, గణేష్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

అంటరానితనం నేరం.. వివక్ష చూపితే చర్యలు తప్పవు: తహసీల్దార్ సవాయిసింగ్

బీర్కూర్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):
కులమతాలకు అతీతంగా సమానత్వం, సోదరభావంతో జీవిస్తూ కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ సవాయిసింగ్ పిలుపునిచ్చారు. అంటరానితనం చట్టరీత్యా నేరమని, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష చూపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బీర్కూర్ మండలం దామరంచ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ సవాయిసింగ్, ఏఎస్ఐ ఉమ్రూ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలు, దేవాలయాల్లో కుల వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలని సూచించారు. అన్ని కులాల వారు దేవాలయాల్లోకి వెళ్లి పూజలు చేసుకునే హక్కు కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. గతంలో టీ దుకాణాల్లో దళితుల కోసం ప్రత్యేక గ్లాసులు ఏర్పాటు చేసే వివక్షాపూరిత ఆచారాలు ఉండేవని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు తగ్గుముఖం పట్టి ప్రజలు కలిసిమెలిసి జీవించడం సంతోషకరమన్నారు. పాతకాలపు వివక్షాపూరిత ఆచారాలను విడనాడి, విద్య, సామాజిక చైతన్యంతో అన్ని



వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. గ్రామాల్లో కులమత భేదాలు లేకుండా ఐకమత్యంతో జీవిస్తూ ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన పీఎం శ్రీ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

క్రీడా స్ఫూర్తిని చాటిన విద్యార్థులు.. ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులు

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):
జిల్లా స్థాయిలో నిర్వహించిన పీఎం శ్రీ (పి ఎమ్ శ్రీ) అథ్లెటిక్స్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. కామారెడ్డిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలలకు చెందిన సుమారు 120 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు.
ఇందిరాగాంధీ స్టేడియం వేదికగా జరిగిన ఈ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా పూర్తికావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో హర్షం వ్యక్తమైంది. పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు మంచి అవకాశాలు లభిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.



ఆదర్శ రైతుని సన్మానించిన బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్

బాల్కొండ, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 31:
బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీరాంపూర్ గ్రామంలో పల్లెనిద్ర పోలీసు పల్లెనిద్రలో భాగంగా మా గ్రామంలో బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్



మరియు వాళ్ళ సిబ్బందితో కలిసి రాత్రి బస చేసి ఉదయం వాడవాడల తిరిగి మా విలేజ్ కి సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కరించ ప్రయత్నం చేస్తామని చెప్పినారు.అలాగే గ్రామంలో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరడమైనది. అందులో భాగంగా మేము గ్రామస్తులం అందరం కలిసి 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని మా గ్రామ భద్రత కోసం మేము హామీ ఇవ్వడం జరిగినది.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంగాధర్‌కు ఘనంగా వీడ్కోలు

ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సన్మానం.. సేవలను కొనియాడిన ప్రముఖులు

బీర్కూర్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):
బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన దువ్వల గంగాధర్‌కు శనివారం





ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మామిళ్ల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గంగాధర్ తన విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ కళాశాల అభివృద్ధిలో కీలక భాగస్వామిగా నిలిచారని కొనియాడారు. ఆయన క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం మాట్లాడుతూ, గంగాధర్ కళాశాలకు అందించిన సేవలను ప్రశంసించారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం గంగాధర్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ తేజ, నాయకులు రఘు, విట్టల్, ఏపీఓ చైర్‌పర్సన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొని గంగాధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

బాలలకు చట్టాలపై అవగాహన సదస్సు

సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి

జహీరాబాద్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్):
సురక్ష బచపన్ అభియాన్ లో భాగంగా బాలలకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నాలాందా పాఠశాలలో





మరియు హీరా పాఠశాలలో, సంఘమిత్ర స్కూల్ లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి బ్లెస్సి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన చట్టాలపై వివరించారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించి చక్కగా చదువుకోవాలని, పెద్దలను తోటివారిని గౌరవించాలని, చదువుతో పాటు సాధారణ చట్టాలపై అవగాహన పెంపొందించుకో వాలని అన్నారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియ జేశారు. విద్యార్థినులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష సాధనకు ఉపాధ్యాయుల సహకారం తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని సూచించారు. ఎలాంటి వ్యసనాలకు లోను కాకుండా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థి నులు సెక్సువల్ ఆఫెన్సెస్ పైన తప్పకుండ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం, ప్రొటెక్షన్ అఫ్ సెక్సువల్ ఆఫెన్సెస్ పై విస్తృతంగా తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోహీర్ మండల స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహణ

జహీరాబాద్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)
కోహీర్ మండల స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను తేదీ 31 అక్టోబర్ 2026 నాడు సిడబ్ల్యూఎస్ఎన్ ఉపాధ్యాయుడు పండరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాకీర్ హుస్సేన్ మండల విద్యాధి కారి పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు మండల విద్యా అధికారి చేతుల మీదుగా



బహుమతుల ప్రదానోత్సవం నిర్వ హించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, కోహీర్ మండలం లోని బీలాల్ పూర్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ అధికారిణి సుచరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీధర్నాథ్, పాఠశాల సిబ్బంది ఆసియాబ్మి, సాయి తేజ, ఉమేరా తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. దివ్యాంగి విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను గుర్తించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఈ క్రీడా పోటీలు నిర్వ హించడం జరిగింది. కార్యక్రమ ఏర్పాట్లలో పాఠశాల సిబ్బంది విశేష కృషి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

బ్లూ కార్ట్ ఆగ్రో విషపు కోరల్లో నందికంది..!

పశువులు మృత్యువాత, ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు

నిమ్మకు నీరెత్తిన పిసిబి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న బ్లూ కార్ట్ ఆగ్రో పరిశ్రమ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోంది. పరిశ్రమ నుంచి వెలువడుతున్న విషపూరిత పొగ, రసాయన వ్యర్థాల వల్ల మా గ్రామం నాశనమైపోతుంది. పశువులు చనిపోతున్నాయి, చిన్నపిల్లలకు శ్వాస ఆడటం లేదు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు." తక్షణమే స్పందించి బ్లూ కార్ట్ ఆగ్రో పరిశ్రమను సీజ్ చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని







చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. పరిశ్రమ వెనుక భాగంలో పదిలిన వ్యర్థాలతో ఒక పెద్ద విషపు చెరువులా తయారైంది. ఆ నీటిని తాగి, అక్కడ ఉన్న గడ్డిని తిని పలు పశువులు ప్రాణాలు కోల్పోయాయి. పోస్టుమార్టం నివేదికలో కూడా రసాయనాలు కలిసిన విషపు నీరు తాగడం వల్లే పశువులు చనిపోయాయి అని వైద్యాధికారులు స్పష్టం చేశారు. అయినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. రాత్రి వేళల్లో పరిశ్రమ వదులుతున్న ఘాటైన పొగ వల్ల చిన్నారులు, వృద్ధులు ఊపిరి ఆడక విలవిలలాడుతున్నారు. ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్నారు. మరోవైపు వాల్టా చట్టాన్ని బొందపెడుతూ గుల్లేగూడెం చెరువు కట్టకు ఆనుకొని పదుల సంఖ్యలో అక్రమంగా బోర్ల ద్వారా నీటిని తోడేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి, గ్రామస్తులకు తాగునీరు కూడా లభించని పరిస్థితి నెలకొంది. "బ్లూ కార్ట్ ఆగ్రో కంపెనీ నందికంది ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున జాతీయ రహదారి దిగ్బంధం చేస్తామని హెచ్చరిస్తున్నారు. పరిశ్రమ కాలుష్యంపై అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

కక్షిదారులకి సత్వరమే న్యాయం అందాలి

తెలంగాణ రాష్ట్ర గౌరవ హై కోర్టు జర్జి గాడి ప్రవీణ్ కుమార్

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి (నర్సాపూర్):
కక్షిదారులకి సత్వరమే న్యాయం అందలనీ నర్సాపూర్ కోర్టు ప్రాంగణానికి చేరుకున్న గౌ హై కోర్టు జర్జి కి పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను రిబ్బన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌ; హై కోర్టు జర్జి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... కక్షిదారులకి సత్వరమే న్యాయం అందాలన్నారు న్యాయవాది వృత్తిలో ఉన్న న్యాయవాదు లందరూ ఈ








తెలంగాణ రాష్ట్ర గౌరవ హై కోర్టు జర్జి ప్రవీణ్ కుమార్ అన్నారు.శనివారం నర్సాపూర్ లో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. కట్ చేసి ప్రారంభించారు. కోర్టు ప్రాంగణంలో గౌ హై కోర్టు జర్జి మొక్కను నాటి ,నీటిని పోశారు . అనంతరం కోర్టు ప్రాంగణంలో సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు.ఈ ధర్మాన్ని పాటించి, అన్యాయాన్ని సహించొ ద్దన్నారు. బారసోసియేషన్, బెంచ్ అన్నదమ్ముల అనుబంధాన్ని కొనసాగించాలన్నారు. డ్రైవర్లు డ్రెస్ కోడ్ను పాటించి, క్రమశిక్షణగా మెదగాల న్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, జీవితంలో అమ్మను మించిన గురువు లేరన్నారు. కక్షిదారుల సమస్యలన్నీ సామరస్యంగా పరిష్కరించాలని నిష్పక్షంగా న్యాయం చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి మెదక్ జిల్లా న్యాయమూర్తి నీలిమ మాట్లాడుతూ.. నర్సాపూర్ పరిసర ప్రాంత ప్రజలకు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయడం ద్వారా సత్వర న్యాయంజరుగుతుందన్నారు. జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి త్రాగునీటి ఇబ్బంది తీర్చాలని, కక్షిదారులకు మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా అతి తక్కువ ధరలో భోజనం ఏర్పాటు చేయించాలని జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు జడ్జి ప్రవీణ్ కుమార్ ను జిల్లా జడ్జీలు, బారసోసియేషన్ సభ్యులు మెమెంటో అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో .జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ , ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, శుభవల్లి అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి మెదక్, రూబీనా ఫాతిమా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అతరిటీ మెదక్ , శ్రీ సాయి ప్రభాకర్ మెదక్ మొబైల్ కోర్ట్, సుచరిత జూనియర్ సివిల్ జడ్జి అల్లదుర్గ, ఎం.హేమలత జూనియర్ సివిల్ జడ్జి నర్సాపూర్ ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,బార్ మెంబర్స్ , వివిధ అడ్వకేట్ బార్ అసోసియేషన్స్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

అదనపు కలెక్టర్ నగేష్

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు, స్ఫూర్తితో దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించు కుని శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ .మాట్లాడుతూ, దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు,కృషి చిరస్మరణీయ మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల శాఖ అధికారి రమేష్ , ఏ,వోయూనస్ , సంబంధితఅధికా రులు ,సిబ్బంది పాల్గొన్నారు.



మెట్టుపల్లిలో బీఆర్ఎస్వీ నూతన కమిటీ

చిన్నకోడూరు, అక్టోబరు31(ప్రజాజ్యోతి):
గ్రామస్థాయి నుంచి విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్వీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని నాయకులు భానుచందర్,ఆనంద్ అన్నారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే



హరీశ్‌రావు సూచనల మేరకు చిన్నకోడూరు మండల బీఆర్ఎస్వీ సమన్వయకర్తల ఆధ్వర్యంలో మెట్టుపల్లి గ్రామంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా జిట్ట సంజీవ్, ఉపాధ్యక్షులుగా ఎడబోయిన రామకృష్ణ, కొత్త సంజయ్, ప్రధాన కార్యదర్శిగా సంపంగి చందు, కార్యదర్శులుగా ఎడబోయిన రాజు, కొత్త అనిల్, సంయుక్త కార్యదర్శులుగా బొస్సా అరవింద్, కొంకణాల వెంకటేష్, కొత్త పృథ్వీక్, ప్రచార కార్యదర్శులుగా ఎడబోయిన వెంకటేష్,జిట్ట సురేష్, కోశాధికారిగా ఎడబోయిన అనిల్, సోషల్ మీడియా వారియర్‌గా ఉష్కే అరవింద్‌ను నియమించారు. సర్పంచ్ తిరుపతిరెడ్డి,నాయకులు భాస్కర్ రెడ్డి, ప్రభాకర్,రంగయ్య, అనిల్,అశోక్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

నంగునూరు అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):-
భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ



వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంమైన నంగునూరులో శనివారం నాడు ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నంగునూరు ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆమె ధైర్యంగా ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పేద ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ తీసుకున్న నిర్ణయాలు భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల న్నారు. ఇందిరాగాంధీ చూపిన ధైర్యం, పట్టుదల, నాయకత్వ లక్షణాలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇమ్రాన్ ఏఎంసి డైరెక్టర్స్ జీవన్ నాయక్, పిడిచెట్టు ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, గడ్డం కరుణాకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, లింగంపల్లి అజయ్, భాను,బోజు. బాబు,శంకరయ్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ పాట్ లపై ఉన్న బండ్లను తొలగింపు

నంగునూర్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని పాలమాకులలో శనివారం నాడు గ్రామంలోని ఫుత్ పాటు పై ఉన్న బండ్లను డబ్బాలను గ్రామ సర్పంచ్ పోతర బోయిన ఓజోల్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ గ్రామపంచాయతీ సిబ్బందితో ఫుట్ పాత్ పై ఉన్న వాటిని తొలగించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉండడం వల్ల ప్రయాణికులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని తొలగించి రోడ్డు పక్కన కాకుండా రోడ్డు కొంచెం దూరంలో పెట్టిపించడం జరిగిందన్నారు దిం తో దీంతో ప్రయాణికులకు గ్రామస్తులులకు సౌకర్యంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్ లనీ,మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి అవసరమైన వైద్య సేవలు, కౌన్సెలింగ్ మరియు పునరావాస సహాయం అందించా



కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించ బడింది.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు, విద్యార్థుల విద్యాభ్యాసం, కుటుంబ వ్యవస్థ మరియు సమాజంపై తీవ్ర దుష్ప్రభావాలు కలుగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్ర వ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలునిర్వహించాల లన్నారు. పిల్లలు, కౌమారదశ యువతలో మాదకద్రవ్యాల వినియోగం పట్ల అవగాహన కల్పించాలినీ,ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టిన కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్య సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ అహ్మద్ ,మున్సిపల్ కమీషనర్ నవీన్ డి సి ఆర్ బి డి ఎస్ పి వెంకటేశ్వర రావు, డి ఎం హెచ్ ఓ జ్ఞానేశ్వర్, డిఇఓ మాధవి, శ్రీనివాస్ రావు ఏ డి, డిఇఓ, సిడిపిఓలు, హుస్సేన్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్, ఏ ఆర్ ఈ ఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిది సునీత రాకేష్ ఐ ఆర్ సి ఏ విజన్ ఎన్జీవో ప్రతినిధి ఆభరణ తదితరులు పాల్గొన్నారు.

పటేల్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా మెదక్‌లో రన్ ఫర్ యూనిటీ
2కే రన్‌ను ప్రారంభించి, స్వయంగా పాల్గొన్న అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
దేశ ఐక్యత, సమగ్రతను కాపాడు కోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. సర్దార్ స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి జాతీయ సమైక్యతకు బలమైన పునాది వేశారని తెలిపారు. ఆయన దూరదృష్టి, దృఢ సంకల్పం,





వల్లభాయ్ పటేల్ జయంతి, రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా శనివారం మెదక్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. బోధన్ చౌరస్తా నుంచి రాందాస్ చౌరస్తా వరకు రన్ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లో జన్మించిన పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా విశేష సేవలందించారని గుర్తుచేశారు. నాయకత్వం నేటి తరానికి ఆదర్శమన్నారు.భాష, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులమనే భావనతో ఐకమత్యంగా మెలగాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సోదర భావాన్ని అలవర్చుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డీఎస్పీ రంగనాథ్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్సైలు, అగ్నివీర్ అభ్యర్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

జిల్లాపై ప్రభుత్వ వివక్ష రైతులకు తీరని అన్యాయం
వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలి
దేవి రవీందర్ డిమాండ్

గజ్వేల్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కరువు మండలాల ప్రకటనలో సిద్దిపేట జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రుల ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ఎక్కువ సంఖ్యలో కరువు మండలాలను ప్రకటించి, మిగతా నియోజకవర్గాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. మంత్రుల నియోజకవర్గాల్లోనే కరువు ఉందా? మిగతా ప్రాంతాల్లో కరువు పరిస్థితులు లేవా? ఏ ప్రాతిపదికన కరువు మండలాలను ఎంపిక చేశారో ప్రభుత్వం స్పష్టం చేయాలని ప్రశ్నించారు.



వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అరకొర వర్షాలు, సరిపడా విద్యుత్ అందక రైతులు సాగు చేసిన పంటలు ఆశించిన స్థాయిలో దిగుబడులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో సిద్దిపేట జిల్లాలో కొన్ని మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించి, మిగతా మండలాలను విస్మరించడం సరికాదన్నారు. మరోవైపు వరి కోతలు ప్రారంభమైనప్పటికీ గ్రామాల్లో ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారుల చేతుల్లో నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతులు పండించిన కొద్దిపాటి ధాన్యాన్ని సైతం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్దిపేట జిల్లాపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ కరువు మండలాల ప్రకటనలో వివక్ష చూపుతోందని దేవి రవీందర్ విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ అరిగే అశోక్,సర్పంచ్ లు రమేష్ గౌడ్,నాగరాజు,శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గణేష్, బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, గాలింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే రీ సర్వే: కలెక్టర్ హైమావతి

చిన్నకోడూరు, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రీ సర్వే ప్రక్రియను జిల్లా



కలెక్టర్ హైమావతి శనివారం నాడు రామునిపట్ల గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామునిపట్ల గ్రామ పరిధిలో1,120 ఎకరాల భూమి ఉండగా,జీపీఓ, సర్వేయర్లు,రెవెన్యూ అధికారులు రోవర్ సహాయంతో రోజుకు 35 నుంచి 40 ఎకరాల వరకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సుమారు వందేళ్ల క్రితం భూముల సర్వే జరిగిందని, ప్రస్తుతం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం రీ సర్వే చేపట్టిందన్నారు.
తొలుత ప్రభుత్వ భూములు, నక్షా బాటలు, చెరువులు, కుంటలను కొలిచిన అనంతరం పట్టా భూముల సర్వే చేపడతామన్నారు. పట్టా భూముల సర్వే తేదీని రైతులు, భూ యజమానులకు రెండు రోజుల ముందుగానే తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.సర్వే సమయంలో భూ యజమానులు అందుబాటులో ఉండి కొలతలను పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే మరోసారి సర్వే చేయించుకోవచ్చని, అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకుంటే రెండునెలల్లో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.జిల్లాలో మొదటి విడతలో 73 గ్రామాల్లో, రెండో విడతలో ఇప్పటివరకు 30 గ్రామాల్లో సర్వే పూర్తిచేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే చేపట్టనున్న నేపథ్యంలో రైతులు, భూ యజమానులు అధికారులకు సహకరించాలని కోరారు. భూ హద్దులు, సర్వే నంబర్ల విషయంలో గందరగోళం ఉన్నా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయకుండా సర్వే సిబ్బందికి సహకరించాలని రైతులను కోరారు.కార్యక్రమంలో తహసీల్దార్ సలీం,గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి , ఉప సర్పంచ్ బైతి శంకర్, సర్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



పరిగి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పరిగి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి, పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలు, ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

పేదలు, రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె చేపట్టిన కార్యక్రమాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని తెలిపారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాద పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఇందిరా గాంధీ ఆశయాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పటేల్...

- 500 సంస్థానాలను దేశంలో విలీనం చేసి ఘనత ఆయనది
- జాతీయ సమైక్యతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి
- ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు
- జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఐక్యతా ప్రతిజ్ఞ



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 31 ప్రజాజ్యోతి : దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

శనివారం సమీకృత జిల్లా కార్యాలయంలో భారత ఉక్కుమనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధానమంత్రి, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొని సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచారని, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని 500కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, జాతీయ సమైక్యతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశాన్ని ఐక్యంగా, బలంగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన నాయకత్వం, దూరదృష్టి, దేశభక్తి చిరస్మరణీయమని అన్నారు.

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర... : దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన కీలక పాత్రను, స్వాతంత్ర్యం అనంతరం దేశ సమైక్యత కోసం చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ, దేశ అభివృద్ధి, జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిచే "దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని, ప్రజల మధ్య సోదరభావం, సామరస్యం, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేస్తామని" జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు..

- కొత్తూరు మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్
- ఘనంగా బ్యాంక్ సురేష్ పదవీవిరమణ



కొత్తూరు అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) : ఏ వృత్తిలో నైనా అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందని కొత్తూరు మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు.కొత్తూరు లో అందరికీ సుపరిచితుడైన బ్యాంక్ సురేష్ (సౌత్ ఇండియన్ బ్యాంక్) పదవి విరమణ శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంక్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు కొనియాడారు.అనంతరం ఆయనను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, రాజు,బండి కృష్ణ యాదవ్, బాలరాజు చారి,తదితరులు పాల్గొన్నారు.



గడువులోపు పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి

- పట్టభద్రుల ఓటు నమోదులో నిర్లక్ష్యం చేయొద్దు
- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన తాండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త విప్లవ్ కుమార్







తాండూరు అక్టోబర్ 31 ప్రజా జ్యోతి : వచ్చే ఎడాది 2027లో జరగనున్న మహబూబ్నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ఓటు హక్కును వినియోగించుకునే పట్టభద్రులందరికి రెండువేల 23 కు ముందు డిగ్రీ పూర్తి చేసిన పట్టబద్రులు ఆన్లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈనెల 6 వరకు గడువు విధించిందని తాండూరు నియోజకవర్గ పట్టభద్రుల సమన్వయకర్త విప్లవ కుమార్ సూచించారు. తాండూర్ నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల పట్టభద్రుల ఇన్చార్జిల ప్రత్యేక సమావేశాన్ని తాండూర్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి శ్రీశైల్ రెడ్డి అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసం వద్ద గల పార్టీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విప్లవ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ 2023కు ముందు డిగ్రీ, విద్యుతోపాటు ఆపై చదువుకున్న పట్టభద్రులు అందరు కూడా ఓటు నమోదు కోసం ఈనెల 6 వరకు విధించిన గడువు లోపు నమోదు చేసుకునేలా గ్రామాలకు చెందిన ఇన్చార్జీలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతి ఇన్చార్జి మరింత పట్టుదలతో పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని నేరుగా కలిసి ఓటరుగా నమోదు చేయించాలని ఎన్నికల తాండూరు నియోజకవర్గం సమన్వయకర్త విప్లవ్ కుమార్ సూచించారు. గ్రామాలలో పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునేలా శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. ఏ విధమైన అవసరం వచ్చిన సంబంధిత పార్టీ ముఖ్య నేతలను సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు వీరేందర్ రెడ్డి, రాజప్ప గౌడ్, శ్రీనివాస్ చారి, పట్లోళ్ళ నర్సింలు, నరేందర్ గౌడ్, కోహిర్ శ్రీనివాస్,శోభ రాణి, ఉమా శంకర్, జి.రాకేష్ గౌడ్, పలు గ్రామాలకు చెందిన ఇన్చార్జులతో పాటు అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య, సీనియర్ నాయకులు, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా నాయకులు హాజరయ్యారు.

కాంగ్రెస్ అంటేనే కరువు

రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంపై మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆగ్రహం





పరిగి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : మహమ్మదాబాద్ మండలాన్ని వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి, రైతులను ఆదుకోవాలని పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎల్నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని, రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఆయన మండిపడ్డారు.

కాంగ్రెస్ పాలనలో రైతులు అన్ని విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమయానికి సాగునీరు అందించడంలో, యూరియా సరఫరా చేయడంలో, రైతుబంధు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చులకన భావం? ఎందుకింత నిర్లక్ష్యం? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ అందించి, సమయానికి యూరియా సరఫరా చేస్తూ రైతులను రాజులుగా చూసుకున్నామని గుర్తుచేశారు.

ఎల్నినో ప్రభావం ఉంటుందని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోకుండా, సాగునీటి విషయంలో నిర్లక్ష్యం చేసి రైతుల పంటలను నష్టాలపాలు చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు 24 గంటల విద్యుత్, సకాలంలో యూరియా, సాగునీరు అందించడంతో పాటు ఎల్నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని కొప్పుల మహేష్ రెడ్డి డిమాండ్ చేశారు.

రక్తదానంతో ప్రాణదానం.. మానవత్వాన్ని చాటిన కేజీఆర్ఐటీఎం ఫార్మసీ విద్యార్థులు!

- తలసేమియా బాధితులకు అండగా భావి ఫార్మసిస్టులు
- రక్తదాతలను అభినందించిన కీసర సీఐ ఎన్. ఎలక్షన్ రెడ్డి, ఎస్సై బి.నాగరాజు
- విద్యార్థుల సేవా స్ఫూర్తిని ప్రశంసించిన కళాశాల చైర్మన్ డాక్టర్ కె. గోవిందరెడ్డి, డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి. రమణారావు



నాగారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని కేజీఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (కేజీఆర్ఐటీఎం) ఫార్మసీ విభాగం విద్యార్థులు తమ సేవా కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు. జవహర్నగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ సహకారంతో తలసేమియా బాధితుల సహాయార్థం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో కళాశాల ఫార్మసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

ఈ సందర్భంగా కీసర పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) ఎన్. ఎలక్షన్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) బి. నాగరాజు రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణాధారంగా నిలవడం గొప్ప మానవతా సేవగా అభివర్ణించారు. ముఖ్యంగా తలసేమియా బాధితులకు తరచుగా రక్తమార్పిడి అవసరమవుతున్న నేపథ్యంలో యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తించి రక్తదానం వంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. రక్తదానం అనేది కేవలం ఒక వ్యక్తికి చేసే సహాయం కాదని, ఒక కుటుంబంలో ఆశలను నిలబెట్టే మహోన్నత సేవ అని పేర్కొంటూ ఫార్మసీ విద్యార్థుల సేవా స్ఫూర్తిని ప్రశంసించారు.

కేజీఆర్ఐటీఎం కళాశాల చైర్మన్ డాక్టర్ కె. గోవిందరెడ్డి, డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి. రమణారావు విద్యార్థుల సామాజిక సేవా దృక్పథాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు విద్యాపరమైన ప్రతిభతోపాటు మానవతా విలువలు, సేవాభావం, సామాజిక బాధ్యతను అలవర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో సేవలందించబోయే ఫార్మసీ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం వృత్తిపరమైన నైతిక విలువలకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. విద్యతో విజ్ఞానం పెరుగుతుందని, సేవతో మానవత్వం వికసిస్తుందని, సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే విద్యే నిజమైన సార్థక విద్య అని పేర్కొన్నారు. రక్తదానం వంటి మానవతా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుండటం కళాశాలకు గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. తలసేమియా బాధితులకు అవసరమైన రక్తాన్ని సమకూర్చడంలో స్వచ్ఛంద రక్తదాతల పాత్ర అత్యంత కీలకమని, ఆరోగ్యవంతులైన అర్హులు వైద్య పరీక్షల అనంతరం రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. రక్తదానంపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోలీసు శాఖ, ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ సంయుక్తంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

భవిష్యత్తులోనూ కేజీఆర్ఐటీఎం ఫార్మసీ విద్యార్థులు రక్తదానం, ఆరోగ్య అవగాహన, ప్రజారోగ్య పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని కళాశాల చైర్మన్ డాక్టర్ కె. గోవిందరెడ్డి, డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి.రమణారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ ప్రతినిధులు, ఫార్మసీ విద్యార్థులు, స్వచ్ఛంద రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

"లోక తంత్ర బచావో అరాచకత హటావో"

- కాంగ్రెస్ వైఫల్యాలు, ప్రజా సమస్యలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి
- అమిత్ షా నిరసన పాదయాత్రను విజయవంతం చేయాలి
- బీజేపీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పిలుపు



ఉప్పల్, అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి) : నవంబర్ 2వ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచకత్వాన్ని అంతం చేద్దాం" (లోకతంత్ర బచావో– అరాచకత హటావో) నిరసన పాదయాత్రను విజయవంతం చేయాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్–ఎస్ ప్రభాకర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్న నేపథ్యంలో, పాదయాత్ర విజయవంతానికి రామంతాపూర్ డివిజన్లో బీజేపీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు క్షేత్రస్థాయిలో అమలుకు మధ్య ఎంతో వ్యత్యాసం ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో చోటుచేసుకుంటున్న అరాచక ధోరణులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగుల సమస్యలు, రైతులు, పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో ప్రజల ముందుంచి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ చేస్తున్న పోరాటాన్ని ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో, రామంతాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంగాల సంతోష్ అధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నవంబర్ 2న జరిగే నిరసన పాదయాత్రకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు. అమిత్ షా పాల్గొననున్న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాదయాత్ర విజయవంతానికి రామంతాపూర్ డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలను చైతన్యపరిచేలా కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంతో స్థానిక బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.



పట్టభద్రుల ఎమ్మెల్సీ సమన్వయ కర్త విప్లవ కుమార్‌ను కలిసిన వినోద్

పార్టీ కోసం శ్రమించండి భవిష్యత్తు మీదే



తాండూరు అక్టోబర్ 31 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియపై బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసం వద్ద గల పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పట్టబద్రుల ఇన్చార్జిలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తాండూర్ నియోజకవర్గ పట్టభద్రుల సమన్వయకర్త విప్లవ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తాండూర్ మండలం సంకి రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పట్టభద్రుల ఇన్చార్జి వినోద్ కుమార్ తాండూరు నియోజకవర్గ పట్టబద్రుల సమన్వయకర్త విప్లవకుమార్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పట్టభద్రుల అందరికీ కూడ ఓటు హక్కును పొందే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీదేనని సూచించారు. అదేవిధంగా పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తకు రానున్న కాలంలో మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి, తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గౌతాపూర్ మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, తదితరులు ఉన్నారు.

ఊపిరితిత్తుల సమస్యతో కార్మికుడికి అస్వస్థత

- అప్రమత్తమైన స్థానిక కౌన్సిలర్
- స్పందించిన చైర్‌పర్సన్ ఆర్థిక సహాయం
- బి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు



తాండూరు అక్టోబర్ 31 ప్రజాశక్తి : తాండూర్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పాత తాండూర్ 15వ వార్డుకు చెందిన మున్సిపల్ కార్మికుడు జె. నవీన్ కుమార్ ఊపిరితిత్తుల సమస్యతో అస్వస్థతకు గురయ్యారు

విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ ఎల్లప్ప అప్రమత్తమై చికిత్స కోసం హైదరాబాద్ తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజబాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వార్డు కౌన్సిలర్ విన్నపంపై తక్షణమే స్పందించిన చైర్‌పర్సన్, వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో చొరవ చూపి ఆర్థికంగా ఆదుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ దివిటి ఎల్లప్పలకు బాధితుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కార్మికుల హక్కులే ఏఐటీయూసీ అజెండా!

- చేవెళ్లలో ఘనంగా 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- జెండా ఆవిష్కరించిన రాష్ట్ర సమితి సభ్యుడు కె.రామస్వామి
- కార్మికులంతా ఐక్యంగా పోరాడాలి
- జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ



చేవెళ్ల అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) : కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా ఏఐటీయూసీ సాగిస్తున్న పోరాట ప్రస్థానానికి గుర్తుగా 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు కె. రామస్వామి సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె. రామస్వామి మాట్లాడుతూ.. 1920 అక్టోబర్ 31న స్థాపించబడిన ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని విధానం అమలు కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టిందని గుర్తుచేశారు. కార్మికులకు ఈఎస్ఐ, బోనస్, గ్రాట్యుటీ వంటి సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి :

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి, కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ చేస్తున్న పోరాటాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వడ్ల మంజుల, ఇన్సుబ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ మక్బూల్, బీఓసీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీను, వీఓసీ నాయకులు రవి, శ్రీనివాస్, హనుమంతు, యాదయ్య, పెంటయ్య, లలిత, మాధవి, అంజమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కల్లూర్‌లో జలసిరి కార్యక్రమం ప్రారంభం

కోరుట్ల రూరల్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)
గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడే VBG–RAM–G పథకంలో భాగంగా జలసిరి కార్యక్రమం కింద కల్లూర్ గ్రామంలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కోరుట్ల ఎంపీడీఓ ఓదెల రామకృష్ణ స్వయంగా మట్టి పోసి పనులను ప్రారంభించారు. గ్రామంలో భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణకు



ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్నేని లత–రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సరిత, టెక్నికల్ అసిస్టెంట్ ధారాసింగ్, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం,

దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించాలి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి
మండలంలోని కొత్తపేట గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కొనుగోళ్లలో పారదర్శకత పాటించి అర్హులైన రైతులందరికీ న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు తూట్లు.. మద్యం వ్యాపారుల ఇష్టారాజ్యం!

పెద్దకలువలలో ఉదయం 9:30 గంటలకే మద్యం విక్రయాలు! కల్తీ మద్యం ఆరోపణలు.. ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు!

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి:
ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాల్సిన అధికారుల పర్యవేక్షణలోనే మద్యం విక్రయాలు నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా? లేక వ్యాపారుల ఇష్టారాజ్యానికి తెరలేపుతున్నారా? పెద్దపల్లి జిల్లాలో మద్యం విక్రయాలపై వినిపిస్తున్న ఆరోపణలు ఇప్పుడు ఈ ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. నిర్ణీత వేళలను పట్టించుకోకుండా విక్రయాలు సాగుతున్నాయనే విమర్శలతోపాటు, మద్యం కల్తీ చేసి విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా అందోళన కలిగిస్తున్నాయి. ఈ ఆరోపణలపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ఉదయం 9:30 గంటలకే దుకాణం తెరిచి విక్రయాలు!

పెద్దపల్లి మండలం పెద్దకలువల గ్రామంలో ఉదయం 9:30 గంటలకే మద్యం దుకాణం తెరిచి విక్రయాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మద్యం దుకాణాల నిర్వహణకు నిర్దేశించిన సమయపాలన అమలవుతోందా? లేదా? అన్నది ఎక్సైజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే సంబంధిత దుకాణంపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే.

కల్తీ మద్యం ఆరోపణలు.. విచారణ ఏదీ?

జిల్లాలో మద్యం కల్తీ చేసి విక్రయిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తుండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఇప్పటివరకు నిర్ధారిత ఆధారాలు వెల్లడికాలేదు. ఆరోపణల్లో వాస్తవమెంత? మద్యం నాణ్యతపై తనిఖీలు జరుగుతున్నాయా? అక్రమ విక్రయాలను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అనే అంశాలపై ఎక్సైజ్ శాఖ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. మద్యం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం జరిగితే ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున అధికారులు ఈ అంశాన్ని తేలిగ్గా తీసుకోరాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మామూళ్ల మత్తులో అధికారులా?

మద్యం విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘిస్తుంటే వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం మౌనం వహిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే అధికారులు మామూళ్లు తీసుకుంటున్నారనే ఆరోపణలకు ఆధారాలు వెల్లడికాలేదు. ఈ నేపథ్యంలో అక్రమ విక్రయాల వెనుక అధికారుల నిర్లక్ష్యం ఉందా? మరేదైనా కారణముందా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం: ఎక్సైజ్ సీఐ

పెద్దకలువల గ్రామంలో సమయానికి ముందే మద్యం దుకాణం తెరిచి మద్యం విక్రయాలపై పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ దృష్టికి తీసుకెళ్లగా, ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పందించారు. అయితే మీడియా ప్రతినిధి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు, ఆరోపణల తీవ్రతను బట్టి ప్రాథమికంగా పరిశీలించి వివరాలు వెల్లడించడం కూడా అధికారుల బాధ్యత కాదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నిబంధనలు కాగితాలకే పరిమితమా?

మద్యం విక్రయాలపై నియంత్రణ, దుకాణాల తనిఖీలు, నిబంధనల అమలు ఎక్సైజ్ శాఖ ప్రధాన బాధ్యతలు. ఈ నేపథ్యంలో పెద్దకలువలలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న విక్రయాలపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి. మద్యం కల్తీ ఆరోపణలపై నాణ్యత పరీక్షలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలి. అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే నిబంధనలు ఉన్నా అమలు చేసే పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలకు అధికారులు సమాధానం చెప్పాల్సి వస్తుంది.



ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతర పోరాటం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్

మెట్‌పల్లి,అక్టోబర్ 31,ప్రజా జ్యోతి: భారతదేశ తొలి కార్మిక సంఘమైన ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మెట్‌పల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వెల్లుల్ల రోడ్డులో ఏఐటీయూసీ జెండాను జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ ఆవిష్కరించి, కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎశమేని గణేష్ మాట్లాడుతూ.. దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ఆవిర్భావం నుంచి నిరంతరం పోరాటాలు సాగిస్తోందని అన్నారు. సంఘం నిర్వహించిన అనేక ఉద్యమాల ఫలితంగానే కార్మికులకు ఎన్నో చట్టాలు, హక్కులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాల సాధనలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు, చట్టాలను బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కార్మికులందరికీ కనీస వేతనంగా నెలకు రూ.26 వేల



చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, పండుగ సెలవులు, జాతీయ సెలవులు, ప్రసూతి సెలవులను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎండీ ఉస్మాన్, మెట్‌పల్లి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, యు. శ్రీనివాస్, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గద్దల బాలరాజు, పొట్ట ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖాతా వినయ్, ఓడల రాకేష్, చౌదరి శివకుమార్, గోవర్ధన్, మాతంగి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ – జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి. జగిత్యాల జిల్లాలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (MJPTBCWREIS) పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాల్లో భాగంగా అతిథి PET (పురుషులకు ప్రాధాన్యత) పోస్టుకు B.P.Ed. అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులు. ఎంపికైన వారు బీర్‌పూర్, మెట్‌పల్లిలోని బాలుర గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. నెలకు రూ.20,000 వేతనం చెల్లిస్తారు. అతిథి ఆరోగ్య పర్యవేక్షకులు (Guest Health Supervisor – పురుషులకు ప్రాధాన్యత) పోస్టుకు B.Sc. Nursing అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారు జగిత్యాల జిల్లాలోని MJPTBCWR విలీన బాలుర జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. నెలకు రూ.20,000 వేతనం చెల్లిస్తారు. అతిథి జూనియర్ లెక్చరర్ (భౌతిక శాస్త్రం – మహిళలకు మాత్రమే) పోస్టుకు M.Sc. Physics, B.Ed. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు అర్హులు. రాజారంలోని MJPTBCWR విలీన బాలికల



జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. నెలకు రూ.27,000 వేతనం చెల్లిస్తారు. అతిథి TGT (గణితం – మహిళలకు మాత్రమే) పోస్టుకు M.Sc. Mathematics, B.Ed.తో పాటు TET అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పెగడపల్లి (గొల్లపల్లి)లోని బాలికల గురుకుల పాఠశాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. నెలకు రూ.24,000 వేతనం చెల్లిస్తారు. ఈ పోస్టులకు సంబంధించిన నియామక కాలపరిమితి ఆరు నెలలు మాత్రమే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా (Resume), సంబంధిత విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో నవంబర్ 1 నుంచి నవంబర్ 3వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు MJPTBCWR విలీన బాలుర జూనియర్ కళాశాల, జగిత్యాల జిల్లాలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అభ్యర్థులకు సంబంధించిన బోధనా ప్రదర్శనలు (Demonstrations) నవంబర్ 4వ తేదీన ఉదయం 10 గంటల నుంచి అదే కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా కోఆర్డినేటర్ చెరుకు సుస్మితను 9154102664 సంబర్‌లో లేదా [mjpdmp456@gmail.com](mail:mjpdmp456@gmail.com) ఈ-మెయిల్ ద్వారా సంప్రదించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.

వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు అదనపు కలెక్టర్ శ్రీరాములు

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి:
ఖరీఫ్ 2026–27 సీజన్‌కు సంబంధించి జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 14 మండలాల పరిధిలో మొత్తం 311 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో హాకా ఆధ్వర్యంలో 5, ఐకేపీ ద్వారా 62, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 244 కేంద్రాలు ఉంటాయని వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక



సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని, రైతులకు ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోళ్లు నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

బొప్పాపూర్ విద్యార్థులు క్షేత్ర పర్యటనలు....

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ పీఎంసీ పాఠశాల విద్యార్థుల విద్యార్థులు శనివారం రోజు క్షేత్ర పర్యటనలకు పొలాస వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు సందర్శించిన విద్యార్థిని విద్యార్థులు జగిత్యాల పొలాస వ్యవసాయ శాస్త్రవేత్త అసిస్టెంట్ ప్రొఫెసర్ పెంజర్ల రవి అన్నపూర్ణ విద్యార్థి విద్యార్థులకు నూతన వారిని వరి వంగడాల మీద వాటిపైన వ్యాధులకు పెస్టిసైడ్స్ వాడే విధానము వ్యవసాయ పరికరాల పైన సమతుల్యమైన వరి వంగడాలను, రేస్ గేజ్ మీటర్ను ,భూసార పరిరక్షణ కేంద్రంలోని మట్టి నమూనా సేకరణ విధానాన్ని వాతావరణ మార్పుల పైన క్షుణ్ణంగా విద్యార్థి విద్యార్థులకు వివరించారు. కరీంనగర్ లోని ఇండస్ట్రియల్ డైరీని పరిశీలించి పరికరాలను



వ్యవసాయ పనిముట్లను ఉపాధి పరిశ్రమ కేంద్రాన్ని పరిశీలించారు అక్కడే పరికరాల పైన క్షుణ్ణంగా అధ్యయనం చేశారు .ఈ కార్యక్రమాలను ఉపాధ్యాయులు ఇన్స్ట్రక్టర్ సంగీత ,బాబు ఉపాధ్యాయులు సదానందం, బాలయ్య, రమేష్, భాస్కర్ రెడ్డి ,మంజుల, ఉమామహేశ్వరి, తొమ్మిది పది తరగతిలో విద్యార్థులు విద్యార్థులు పర్యటించారు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన ఏ ఎం సీ చైర్మన్

ఇల్లంతకుంటఅక్టోబర్31(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్ వైస్ చైర్మన్ గుండ్రెడ్డి భారత్ రెడ్డి శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆర్ టీ ఏ మెంబెర్ శ్రీనాథ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచం అందజేసి వారి ప్రమాణస్వీకార కార్యక్రమనికి రావాల్సిందిగా ఆహ్వానించారు



మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి :: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి – వైద్యులతో సమీక్షించిన కలెక్టర్

జగిత్యాల, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి.
మెట్పల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ఆసుపత్రిని ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు,



ఇతర ఏర్పాట్లను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, వైద్య సిబ్బంది హాజరు, మందుల లభ్యత తదితర అంశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యం కోసం వచ్చే ప్రజల పట్ల వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి రోగికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.
ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఆసుపత్రులలో పారిశుద్ధ్యం, రోగులకు అవసరమైన సౌకర్యాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీఓ నరసింహారావు, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన గురువుకు పూర్వ విద్యార్థుల సన్మానం

గుళ్లకోట పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ అభినందనలు

ఎండపల్లి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి
తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు పదవీ విరమణ చేయడంతో పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా సన్మానించారు. గుళ్లకోట ఉన్నత పాఠశాలలో 2002 నుంచి 2006 వరకు భౌతిక, రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేసిన బాలే రమేశ్ శనివారం సారంగాపూర్ మండలం రంగంపేట ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ చేశారు.



ఈ సందర్భంగా 2004–05 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు శనివారం ఆయనను ఘనంగా సన్మానించి, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువు సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొన్నం లక్ష్మణ్, ఆగండ్ల రవి, బుర్ర చిన్న తిరుపతి, గొల్లపల్లి సాయిబాబా, వంగ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏక్తా నగర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ర్యాకల్ దేవ్ పల్లి సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్.



ఎలిగేడు అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) < గుజరాత్ రాష్ట్రంలోని నర్మద జిల్లా ఏక్తా నగర్‌లో ఉన్న భారత ఉక్కు మనిషి, దేశ తొలి ఉప ప్రధానమంత్రి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం పరిధిలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా గుజరాత్‌లో పర్యటిస్తున్న వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకున్నారు. దేశంలోని వివిధ సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతదేశ నిర్మాణంలో పటేల్ పోషించిన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. దేశ సమైక్యత, సమగ్రత, ఐక్యత కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు....

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో శనివారం ఒక మహిళకు రోడ్డుపై కుప్పకూలి బ్లూ కోర్టు పోలీసులు శాఖ సహాయం తో మహిళలకు తక్షణ ప్రథమ చికిత్స అందించారు .పోలీసులు ప్రజల రక్షణే కాదు ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించడం కూడా తమ బాధ్యతల పోలీసులు మరొకసారి రుజువు చేసుకున్న పోలీసులు కానిస్టేబుల్ ప్రశాంత్ హోంగార్డ్ శ్రీనివాస్ చారి సహాయం చేసి అందించడం పలువురు అభినందించారు



4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి: దండు, నిమ్మటూరి

కార్మికుల హక్కుల స్ఫూర్తి ప్రదాత ఏఐటీయూసీ: సుధాకర్- ఘనంగా ఏఐటియుసి 107 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి అక్టోబర్31(ప్రజా జ్యోతి): ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) 107 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ,సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెవిఆర్ఓసి లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.. కార్మికుల హక్కుల స్ఫూర్తి ప్రదాత ఏఐటీయూసీ మాత్రమే అని కొనియాడారు. అనంతరం సత్తుపల్లి రింగ్ సెంటర్ నందు బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జెండాను ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నిమ్మటూరు రామకృష్ణ ఆవిష్కరించారు. మరియు సత్తుపల్లి, సిద్ధారం రోడ్డు ఆటో ఓనర్ కమ్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన జెండా కార్యక్రమాన్ని ఆ సంఘం అధ్యక్షులు కృష్ణ ఆవిష్కరించారు. సిపిఐ కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ రింగ్ సెంటర్లో కేక్ కట్ చేసి కార్మికుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ, నిమ్మటూరి రామకృష్ణలు మాట్లాడుతూ.. భారతదేశం స్వతంత్రానికి ముందే కార్మికుల




హక్కుల కోసం నాటి నుంచి నేటి వరకు అనేక కార్మిక చట్టాలను సాధించిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందని అన్నారు. కానీ మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో కార్మికులను కట్టు బానిసలుగా చేయాలని చూస్తుందని, అనాడు 12 గంటలు పని విధానం నుంచి 8 గంటల పని విధానం వరకు అలుపెరుగని పోరాటంతో అనేక మంది త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఈనాడు మోడీ ప్రభుత్వం మళ్లీ 12 గంటలు పని విధానం తీసుకురావడం కోసం ఈ లేబర్ కోడళ్లను తీసుకొచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సత్తుపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి బసవయ్య, తెల్లగారపు రామారావు సింగరేణి కాలరీ యూనియన్ అసిస్టెంట్ సెక్రటరీ దారా భీమయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్, సత్తుపల్లి జేవిఆర్ఓసి ఫిట్ సెక్రెటరీ నరసింహా రావు, ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా సమితి సభ్యులు బుగ్గ సుధాకర్, ఉపేంద్ర చారి, సుబ్రమణ్యం, బిల్డింగ్ అండ్ కనెక్ట్వ వర్కర్స్ యూనియన్ నాయకులు షే క్ రహిమతుల్లా, సత్తార్, వల్లూరు శీను, కంచి శ్రీనివాసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ కాశీ రావు, జక్కంపూడి వెంకట్, ప్రసాద్ సింగ్, వెంకట్ రామ్ పుల్లయ్య, వినయ్, వెంకటేశ్వరరావు నందిపాటి శీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం – డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి

మధిర, ప్రజా జ్యోతి:
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతరత్న, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన పాత్ర ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశ సమైక్యతకు, సమగ్రతకు పునాదులు వేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని తెలిపారు. భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో జీవించాలని విద్యార్థులకు సూచించారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, జాతీయ భావాలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవీంద్రారెడ్డి విద్యార్థినీ విద్యార్థులతో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యతను, సమగ్రతను, భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, అధ్యాపకులు డా. ఎస్. ఇందిర, పి. లక్ష్మీనారాయణ, డా. వి. నాగరాజు, డా. ఎం.వి.ఎస్. శర్మ, పి. శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, టీ. ఆదర్శ్, ఎస్. పృథ్వీరాజ్, పి. నాగేశ్వరరావు తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరా గాంధీకి ఘన నివాళులు

మధిర, ప్రజా జ్యోతి:
భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ ఆధ్వర్యంలో నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారుపల్లి విజయకుమార్, మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల



వెంకటరమణ గుప్తా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఆర్థికాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ధైర్యం, దృఢ సంకల్పం, నాయకత్వ పటిమతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని దేశానికి సేవలందించిన ఆమె భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానంలో ఇందిరా గాంధీ పాత్ర ఎంతో కీలకమైనదని, ఆమె ఆశయాలు కాంగ్రెస్ శ్రేణులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి, రంగా శీను, కోట దేవిడ్, ఈది అనిల్, లక్ష్మారెడ్డి, బిట్రా ఉద్దండయ్య, మువ్వా వెంకయ్య బాబు, చల్లా శ్రీనివాసరెడ్డి, చెలివేరు బుచ్చిరామయ్య, జాకీర్ హుస్సేన్, గుండా వీరారెడ్డి, లింగంపల్లి అప్పారావు, గద్దల నాని, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.

అనగాని శీను కుటుంబాన్ని పరామర్శించిన వనమా వాసు

చింతకాని అక్టోబర్ 31ప్రజాజ్యోతి (ప్రతినిధి)
నాగులవంచ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యులు అనగాని శ్రీనివాసరావు తల్లి సూరమ్మ 75 సంవత్సరాలు ఇటీవల



వృద్ధాప్యం అనారోగ్యంతో మరణించినారు వారి కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు వనమా వాసు పరామర్శించి సూరమ్మ గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.అలాగే వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేసినారు.అనంతరం సీతంపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త మేడ త్రివేణి కాలుకు షుగరు జబ్బుతో బాధపడుతున్న విషయాన్ని గమనించి వెంటనే వారికి వైద్యం నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . మరియు పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటానని భరోసా ఇచ్చారు పార్టీ కోసం గట్టిగా పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు మండల టిడిపి నాయకులు కూచిపూడి సతీష్ మరియు బండి ప్రసాదు మల్లాది వెంకట సుధాకర్ మరియు నాగులవంచ గ్రామ టిడిపి నాయకులు ఏటుకూరి రవి పసుపులేటి శ్రీనివాస్ రావు అనగాని శీను కందిమల్ల చిన్న పుల్లయ్య బైరు రామమూర్తి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

రైతుల డిజిటల్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

ప్రభుత్వ పథకాలు, పంట రైతులకు రైతు ఐడీ కీలకం: డిఆర్ఓ పద్మావతి

కొత్తగూడెం కలెక్టరేట్ నవంబర్ 31 ,(ప్రజా జ్యోతి)
జిల్లాలో అగ్రిస్టాక్ యాప్ ద్వారా చేపడుతున్న రైతు రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేసి వందశాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి



పద్మావతి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా డి ఆర్ వో మాట్లాడుతూ రైతు రిజిస్ట్రీ ద్వారా రూపొందే రైతుల సమగ్ర సమాచారం, వ్యవసాయం, ఉద్యానవనం, మార్కెటింగ్, పౌరసరఫరాలు, బ్యాంకింగ్ ,గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు ,రైతులకు పంట రుణాలు ,ఆర్థిక సేవలు అందించడం, ధాన్యం ,మొక్కజొన్న వంటి తదితర పంట కొనుగోలు, పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినప్పుడు పరిహారం అందించే ప్రక్రియలో ఫార్మర్ ఐడి కీలకంగా ఉంటుందని వివరించారు, ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ సాగు ,డిప్ ఇరిగేషన్ వంటి పథకాల అమలులో డిఆర్డిఏ ద్వారా రైతులకు ఫామ్ పాంట్స్ ,ఇంకుడు గుంతలు ,రీఛార్జ్ ఫిట్స్ వంటి సదుపాయాలు కల్పించే సమయంలో రైతు ఐడిని తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు ,అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని రైతులకు ఫార్మర్ ఐడి ప్రాధాన్యతను వివరించి రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు, రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్లు, మండల వ్యవసాయ కార్యాలయాల ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు, పట్టాదారు పాస్బుక్, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తో రైతులు సమీప కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చని వివరించారు, మీసేవ సిఎస్సి కేంద్రాలకు వచ్చే రైతులకు ఫార్మర్ ఐడి నమోదు విషయంలో అవగాహన కల్పించి అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు ,రైతు రిజిస్ట్రీ ,డిజిటల్ క్రాప్ బుకింగ్ కార్యక్రమాల విజయవంతమైన అమలకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు, అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో డిజిటలైజేషన్‌లో భాగంగా అగ్రిస్టాక్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా భూమి కలిగిన ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడీ) కేటాయించేందుకు రైతు రిజిస్ట్రీ చేపట్టినట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 1.85 లక్షల మంది రైతులకు గాను ఇప్పటివరకు సుమారు 1.39 లక్షల మంది రైతుల రిజిస్ట్రేషన్ పూర్తయిందని, మరో 45 వేల మంది రైతుల నమోదు చేయాల్సి ఉందని తెలిపారు. మిగిలిన రైతులందరి వివరాలను నమోదు చేసి వందశాతం లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని శాఖలు సహకరించాలని కోరారు. అదేవిధంగా డిజిటల్ క్రాప్ బుకింగ్‌లో భాగంగా గ్రామస్థాయిలో వాలంటీర్లను గుర్తించి క్షేత్రస్థాయిలో పంటల ఫొటోలు సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. పంటల సాగు విస్తీర్ణం, పంటల వివరాలు ఖచ్చితంగా నమోదయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన సమాచారం భవిష్యత్తులో వివిధ ప్రభుత్వ శాఖలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో సీ పి ఓ సునీత,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి , ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వర రావు , ఉద్యానవన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పౌరసరఫరాలు, మార్కెటింగ్, ఐటీడీఏ, గిరిజన సంక్షేమం, నాబార్డ్, లీడ్ బ్యాంక్, పశుసంవర్ధక, సహకార, డీఆర్డీఏ తదితర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి 4 లక్షల ఎల్.ఓ.సి

సత్తుపల్లి అక్టోబర్31(ప్రజా జ్యోతి):
ఓ చిన్నారికి అనారోగ్య కారణంగా నిరుపేదలుగా ఉన్న కుటుంబాన్ని గమనించిన, సత్తుపల్లి శాసన సభ్యురాలు రూ 4 లక్షల రూపాయలు ఎల్.ఓ.సిని పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం



అందజేశారు. తల్లాడ మండలం, మల్లారం గ్రామానికి చెందిన మేడి తులసి అనే చిన్నారికి అనారోగ్యం కారణంగా మెరుగైన చికిత్సకు రూ.. 4 లక్షల రూపాయలు అవసరం కావడంతో, ఎమ్మెల్యే ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండగా ఉంటాను,ఆ ధైర్య పడవద్దు మెరుగైన వైద్యం అందించి, చిన్నారి త్వరగా కోలుకోవాలని తెలియజేశారు. ఈ విధంగా ఎల్ ఓ సి ఇప్పడం పట్ల తల్లిదండ్రులు ,బంధువులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

టివిఏయు హెచ్-82 జెన్కో రాష్ట్ర కమిటీ ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా ఆవుల కృష్ణారెడ్డి, వెంపటి అనిల్ కుమార్ లు నియామకం

కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి)
తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 జెన్కో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా పాల్వంచకు చెందిన కేడీపీఎస్ ఉద్యోగులు ఆవుల కృష్ణారెడ్డి ,వెంపటి అనిల్ కుమారులు నియమితులయ్యారు, శనివారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షౌకత్ పాషా, రాష్ట్ర





ప్రధాన కార్యదర్శి సాయిలు సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు, ముందుగా ఈ సమావేశంలో గత సమ్మె సందర్భం లో నెలకొన్న పరిస్థితులు, సమ్మె కాలంలో సాధించిన విజయాలు, యాజమాన్యం హామీ ఇచ్చిన డిమాండ్స్ , ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు, అనంతరం యూనియన్ జెన్కో రాష్ట్ర కమిటీ నీ ఎన్నుకున్నారు, ఈ కమిటీ లో ఉపాధ్యక్షులు గా మహేశ్వరం శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేసరి రవిందర్ శర్మ, కోశాధికారి గా పోల్కంపల్లి సాంబశివరావు, అడ్మినిస్ట్రేటివ్ బేరర్ గా అడుసుమల్లి హనుమంతరావు, (నవీన్) , అడిషనల్ సెక్రటరీ గా భూక్య జాముల నాయక్, బత్తుల రమేష్ (బి టి పి ఎస్) ఆర్గనైజింగ్ సెక్రటరీ గా సమీవుల్లా, వేల్పుల రాంబాబు (పులిచింతల), అధికార ప్రతినిధి గా సోయం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ గా భరత్ నాయక్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గా లగడపాటి హరీష్, హెల్త్ సెక్రటరీ సుభాష్ రెడ్డి (విద్యుత్ సౌధ), లేడీ రిప్రజెంటేటివ్స్ రాంబాయి, ఇటుకల దేవి, ఫరీదా సుల్తానా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ – భోగ శ్రీకాంత్, కొత్తపల్లి రామారావు, మాలోత్ రాంబాబు లు ఎన్నికయ్యారు, అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను యూనియన్ రాష్ట్ర నాయకులు అభినందించారు, అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తమ అహర్నిశల కృషి చేస్తామన్నారు అదేవిధంగా కే టి పిఎస్ లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను జెన్కో అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా చూస్తామన్నారు, ఆర్టిజన్ ఉద్యోగుల ఐక్యతే యూనియన్ బలమని ఉన్నారు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టిజన్ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు

జాతి ఐక్యతకు పునాదులు వేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

– జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి)
సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఐడీఓసీ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్





(జాతీయ ఐక్యతా దినోత్సవం) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఆర్ఓ పద్మావతితో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రజలంతా బేధాభిప్రాయాలను విడనాడి జాతీయ ఐక్యతా భావంతో మెలగాలని సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ నుంచి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశారని తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్ర్యం లభించిన అనంతరం సుమారు 500 సంస్థానాల విలీనం పెద్ద సవాలుగా మారిందని అన్నారు . ఆ సమయంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సంస్థానాల విలీనం కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. తన దృఢ సంకల్పం, కార్యదక్షతతో సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి జాతీయ సమైక్యతకు బలమైన పునాదులు వేశారని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన ఐక్యతా మార్గంలో దేశం ముందుకు సాగుతూ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు ,దేశ స్వాతంత్ర్యం, సమైక్యత కోసం జాతీయ నాయకులు చేసిన పోరాటాలు, త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, వారి స్ఫూర్తితో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాతి మొత్తం ఐక్యత, సమగ్రత, సోదరభావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సునీత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీపీఓ అనూష, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఓఎస్డీ వెంకటరమణతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఓటరు లిస్టు సవరణకే ఎస్.ఐ.ఆర్.. ప్రతిపక్షాలవి అనవసర రాద్ధాంతాలు

దేశ భవిష్యత్తు యువతదే
మెదక్ ఎంపీ రఘునందన్ రావు
ఎస్.ఐ.ఆర్. పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎంపీ

దుబ్బాక ప్రతినిధి , అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):
ఓటరు జాబితాలోని తప్పులను సవరించి అర్హులైన ఓటరు జాబితాను రూపొందించేందుకే కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ చేపడుతున్నాయని మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. దేశంలోని ఓటర్ల ఓట్లు తొలగిస్తున్నారన్న పేరుతో దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ మిత్ర పక్ష పార్టీలు నిర్వహించతలపెట్టిన ర్యాలీ సరైంది కాదన్నారు. శనివారం దుబ్బాక పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎస్ఐఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు హాజరై మాట్లాడుతూ... ఓటరు జాబితా సవరణ, నూతన ఓటరు నమోదుపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. రేపటి ఈ దేశ భవిష్యత్ కు విద్యార్థులే పట్టుకొమ్మలని దేశ భవిష్యత్ మీచేతులోనే ఉంటుందని తెలిపారు.
దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమం (ఎస్ఐఆర్)ను కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం నేతృత్వంలో జరుగుతుందన్నారు. ఈ ఓటరు నమోదు సవరణ కార్యక్రమంలో అధికారులు చనిపోయిన వారి పేర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతంకు బదిలీపై వెళ్లిన వారి పేర్లు, కొత్త ఓటర్లుగా వారి పేర్లు నమోదు, ఓటరు లీస్టులో వారి పేర్లు తప్పులుగా ఉంటే వాటిని సవరించడం, బదిలీపై వెళ్లిన ఉద్యోగుల పేర్లు తొలగించి వారు ఎక్కడ పని చేస్తున్నారో అక్కడ వారి ఎర్లను నమోదు చేయడం, చనిపోయిన ఓటర్ల పేర్లను లీస్టు నుండి తొలగించడం.జరుగుతుందన్నారు. ఇదే ఓటరు సవరణ ప్రక్రియ అన్నారు. ఈ ఎస్ఐఆర్ కార్యక్రమం దేశంలో ఇదే మొదటి సారి జరపడం లేదని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో అనేక



సార్లు ఓటరు సవరణ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అబద్దాల పునాదుల లేని పోనీ మాటలతో ఎస్ఐఆర్ లో ఓట్లు తీసేస్తున్నారన్న ఆరోపణల్లో ఎంత మాత్రం నిజం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, మిత్ర పక్షాల నాయకులకు నాడొక్క సూచన అని, మీ పోలింగ్ బూతులో గాని , మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గాల్లో మీ గ్రామలల్లో, బూతులల్లో ఎన్ని ఓట్లు తొలగించారో చూపించాలని డిమాండ్ చేశారు. అది చేయకుండా అధికారం కోసం గాయి గాయి చేసి ఎది పడితే అది మాట్లాడితే ప్రజా స్వామ్యానికి మంచిపద్దతి కాదన్నారు. ఎస్ఐఆర్ ఇప్పుడు కొత్తది కాదని బీజేపీ పాలసలోనే ఇది జరుగుతుందని మీరు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. ప్రతి ఆంశాన్ని రాజకీయం చేయడం వ్యవస్థలను అవహేలన చేయడం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నయా నాటకం దేశ ప్రజా స్వామ్యానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్దంగా ఉందన్నారు. డెమక్రసిలో నిరసన తెలిపే హక్కు అందరికి ఉందని, దాని అర్థం నిరసన పేరిట అరాచకాన్ని ప్రభలత్వం చేయాలని శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల్లో జరిగినట్టు మన దేశంలో అధికార మార్పిడి జరగాలన్న కలగంటే అది కలగానే మిగిలిపోతుందన్నారు. ఈదేశాన్ని పాలించే నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు, నిన్నా...మొన్న అంతకుముందు ప్రపంచ బ్యాంక్ ఇచ్చిన నివేధికలు చూస్తే కడు పేదరికంలో నుండి ప్రజలను బయటికి తెచ్చిన లెక్కలు చూస్తే మన దేశంలో 27 శాతం ఎదరికంలో ఉంటే 12 సంవత్సరాల బీజేపీ నరేంద్ర మోడీ పాలనలో ఈ రోజు 2 శాతం పేదరికం ఉందని బీజేపీ పాలనలో దేశంలో ఎంత పేదరికం తగ్గిందో ప్రజలు తెలుసుకో వాలన్నారు. సబ్కా సత్, సబ్కా వికాస్, సబ్కా ప్రయాస్ నినాదంతో ప్రజల గుండెల్లో గూడుకట్టుకు న్నారని చెప్పారు. దేశాన్ని విశ్వగురువుగా మలుస్తున్న తరుణంలో ఎన్నికల్లో గెలువలేమని భయంతో కాంగ్రెస్ పార్టీ దాని మిత్ర పక్షాలు చేస్తున్న చెండాలపు ఆలోచనలు చేస్తున్న నాయకులు విరమించుకొ వాలన్నారు. ఓట్ల సవరణ కార్యక్రమం



పూర్తి కాకముందే ఓట్లు పోయినయని అరుపులు కేకలు పెట్టడం మానుకోవాలన్నారు. చనిపోయిన వారి ఓట్లు కూడా ఉంచాలా...ఇది కాంగ్రెస్ పార్టీ వాదననా... అర్థరహిత వాదనలు మంచి పద్దతి కాదన్నారు. అధికారం కావాంటే ప్రజల మనసులు గెలుచుకోవాలని ప్రజలకు చేరువ కావాలన్నారు. కాని అడ్డదారిలో అధికారంలోకి వస్తామంటే ఇది బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక దేశాల మాదిరిగా తుపాకులతో అధికారం చేస్తాంటే ఉరుకునేది లే దన్నారు. తప్పకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవా లని కుట్రలు పన్నితే వారిపై బలవంతు చట్టాన్ని ఉపయోగించి మిమ్మల్ని ఎక్కడికక్కడ కంట్రోల్ చేస్తామన్నారు. విద్యార్థులు, ప్రజలు ప్రభుత్వం చేపట్టిన ఓటరు సవరణ కార్యక్రమం గురించి పూర్తిగా తెలుసుకోవాలని కాగ్రెస్ పార్టీ దాని మిత్ర పక్ష పార్టీలు ఎస్ఐఆర్ పై చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మద్దని వాస్తవాలు తెలుసుకోవాల న్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పల్లె వంశీకృష్ణ గౌడ్, బీజేపీ నాయకులు సుంకోజు ప్రవీణ్ కుమార్ , మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, విభిషేన్ రెడ్డి, దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటల్లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల

చిన్నకోడూరు, అక్టోబరు31, (ప్రజాజ్యోతి):– జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఇబ్రహీంన గర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సిద్దిపేట పట్టణంలోని



మైనార్టీ రెసిడెన్షియల్ గ్రౌండ్‌లో ఈ నెల 29, 30 తేదీల్లో జరిగిన పీఎంసీ అండర్–17 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్‌లో బాలుర జట్టు ప్రథమ స్థానం సాధించింది. బాలికల జట్టు నాలుగో స్థానం సాధించగా, షాట్‌పుట్ విభాగంలో అమూల్య తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.

గిరిజన గ్రామాల్లో పోలీసుల కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం

100 మంది చిన్నారులకు దుస్తులు పంపిణీ

భద్రాచలం, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్



ఆధ్వర్యంలో చర్ల మండలంలోని చెన్నాపురం, ఎర్రంపాడు గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామాలకు చెందిన 100 మంది చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న డీఎస్పీ, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. చిన్నారుల విద్య, ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సై నర్సిరెడ్డి, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

ఘనంగా 42వ వర్ధంతి నివాళులు

భద్రాచలం, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):
భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం బ్రిడ్జి సెంటర్‌లోని ఆమె విగ్రహానికి శనివారం కాంగ్రెస్ పార్టీ



నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సమైక్యత కోసం ఆమె చేసిన కృషి భారత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఆమె ఆశయాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఇందిరా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

మట్టి అనుమతులకు ఇక ఆన్‌లైన్ మార్గం!

అక్రమ తవ్వకాలకు చెక్.. పారదర్శకంగా గ్రావెల్ తరలింపు
త్వరలో జిల్లాలో సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానం అమలు
హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (ప్రజా జ్యోతి):
చిన్న నిర్మాణాలు, అభివృద్ధి పనులకు అవసరమైన గ్రావెల్ (మట్టి) తరలింపునకు అనుమతుల ప్రక్రియను సులభతరం చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సమీకృత గ్రావెల్ నిర్వహణ విధానాన్ని త్వరలో జిల్లాలో అమల్లోకి తీసుకురానున్నట్లు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వెల్లడించారు. ఈ విధానం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని సులభంగా అనుమతులు పొందవచ్చని తెలిపారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నూతన విధానం అమలుపై తహసీల్దార్లు, సాగునీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) సహకారంతో ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రావెల్ అవసరమైన వారు పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే రెవెన్యూ అధికారులు పరిశీలించి, భూముల వివరాలను ధ్రువీకరించిన అనంతరం అనుమతులు మంజూరు చేస్తారని వివరించారు. నిబంధనలకు అనుగుణంగా పట్టా భూముల నుంచి కూడా మట్టి తరలించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.
గతంలో సాగునీటి కాలువల నిర్మాణ సమయంలో నిల్వ చేసిన గ్రావెల్‌ను ముందుగా వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నిల్వలను తొలగించడం ద్వారా ప్రభుత్వ భూమిని తిరిగి వినియోగించుకునే వీలుంటుందన్నారు. చెరువులు, సాగునీటి శాఖ పరిధిలోని ప్రాంతాల నుంచి మట్టి తరలింపునకు దరఖాస్తులు వస్తే సంబంధిత శాఖ అధికారుల అభిప్రాయాలు, సిఫార్సులు తీసుకునే విధానాన్ని కూడా పోర్టల్‌లో పొందుపరిచినట్లు వెల్లడించారు.
అనుమతుల అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఎన్ని వాహనాల్లో, ఎన్ని ట్రిప్పుల ద్వారా, ఎంత పరిమాణంలో గ్రావెల్ తరలిస్తున్నారనే వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. తద్వారా అక్రమ



తవ్వకాలు, రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు అనుమతుల ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా గ్రామపంచాయతీలకు కూడా ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు. నూతన విధానాన్ని త్వరితగతిన అమల్లోకి తీసుకువచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సీజీజీ ప్రతినిధులు పోర్టల్ పనితీరు, దరఖాస్తుల స్వీకరణ, అనుమతుల పరిశీలన, క్షేత్రస్థాయి పర్యవేక్షణపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలను కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్.రవి నివృత్తి చేశారు.
కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీనివాస్, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, మైనింగ్ శాఖ ఏడీ రామాచారి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, జీపీవోలు పాల్గొన్నారు.

నవంబరు 3న ఇందిరమ్మ ఫ్లాట్ల లక్కీడ్రా

మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గాల పరిధిలోనే లాటరీలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసింది. అయితే ఆ తర్వాత చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలనలో కొందరు లబ్ధిదారులు అర్హత ప్రమాణాలకు అనుగుణంగా లేరని గుర్తించారు. మరికొందరు కేటాయించిన ఫ్లాట్లకు సంబంధించి నిర్ణీత మొత్తాన్ని చెల్లించలేదు. దీంతో అటువంటి కేటాయింపులను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. రద్దయిన ఫ్లాట్లను ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి తిరిగి కేటాయించేందుకు నవంబరు 4న మాప్ అప్ లాటరీ చేపట్టనున్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన వారికి మరో అవకాశం కల్పించడం ఈ ప్రక్రియ ఉద్దేశంగా తెలుస్తోంది. అయితే, లబ్ధిదారుల ఎంపిక, ఫ్లాట్ల కేటాయింపు ప్రభుత్వ నిబంధనలు, అర్హత ప్రమాణాలకు అనుగుణంగానే జరగనుంది. రెండు రోజుల పాటు నిర్వహించే లాటరీ ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో చేపట్టనున్నట్లు హౌసింగ్ బోర్డు వెల్లడించింది. పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ ఇ-లాటరీని యూట్యూబ్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు గౌతమ్ తెలిపారు. తద్వారా దరఖాస్తుదారులు లాటరీ ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఉంటుంది. ఇందిరమ్మ ఎల్ఐజీ ఫ్లాట్ల కేటాయింపులో భాగంగా అర్హులైన కుటుంబాలకు పట్టణ ప్రాంతాల్లో గృహవసతి కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. నవంబరు 3న నాలుగు నియోజకవర్గాల్లో కొత్త కేటాయింపుల కోసం డ్రా, నవంబరు 4న గతంలో రద్దయిన ఫ్లాట్ల కోసం మాప్ అప్ లాటరీ నిర్వహించనుండటంతో దరఖాస్తుదారులు అధికారిక ప్రకటనలను గమనించాలని సూచిస్తున్నారు.



త్వరలోనే అమెరికా-ఇరాన్ ఒప్పందం?

మొదటిపేజీ తరువాయి..

ఇరాన్‌ల మధ్య చర్చల కోసం ప్రాథమిక నివేదిక సిద్ధమైంది. దీని ప్రకారం.. టెహ్రాన్ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియం నిల్వలను మూడో దేశానికి తరలించడం లేదా దాని శుద్ధి స్థాయిలను తగ్గించడం, అలాగే ప్రాథమిక అవగాహన కుదిరిన ఏడు రోజుల్లోగా హర్మూజ్ జలసంధిని అంతర్జాతీయ నౌకాయానం కోసం తిరిగి తెరవడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ ముసాయిదా ప్రతిపాదనల ప్రకారం.. ఒప్పంద అమలుకు సంబంధించి చైనాను ఒక గ్యారెంటర్‌గా చేర్చే అవకాశం ఉంది. అంతేకాకుండా వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య ప్రత్యక్ష చర్చలను ఇస్తాంబుల్‌కు బదులుగా దోహాలో నిర్వహించాలని కూడా ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదిత ఒప్పందం కింద.. ఇరాన్ తన అణు కార్యక్రమం, సముద్ర భద్రతపై కట్టుబాట్లను నెరవేరుస్తుంది. దానికి ప్రతిఫలంగా అమెరికా ఇరాన్‌పై ఉన్న ఆంక్షలు, దిగ్బంధనాలు, ఇతర ఆర్థిక నిబంధనలను సడలిస్తుంది. ఒప్పందంలోని ప్రతి దశ అమలుకు ముందు ఇరుపక్షాలు కట్టుబడి ఉన్నాయా? లేదా? అని అంచనా వేయడానికి ఒక స్వతంత్ర తనిఖీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ నివేదిక ప్రతిపాదించింది. దీనివల్ల ఒక పక్షం ఎలాంటి హామీ నెరవేర్చకుండానే... మరొక పక్షం కీలక మినహాయింపులు ఇవ్వకుండా అడ్డుకోవచ్చు. అలాగే, ఒప్పందంలో ఏవైనా జాప్యాలు లేదా ఉల్లంఘనలు జరిగితే వాటి పరిష్కారానికి, ఉద్రిక్తతలు పెరగకుండా చూడటానికి మధ్యవర్తులు, గ్యారంటర్‌గా ఉండే దేశాలతో కూడిన ప్రత్యేక వివాద పరిష్కార వ్యవస్థను కూడా ప్రతిపాదించినట్లు అల్ అరేబియా నివేదించింది.వాషింగ్టన్–టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణను పునరుద్ధరించేందుకు దౌత్య ప్రయత్నాలు వేగవంతమయ్యాయి. ఇందులో భాగంగా ఖతార్ ప్రతినిధి బృందం శుక్రవారం ఇరాన్ రాజధానికి చేరుకుని చర్చలు జరిపినట్లు ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ 'ఐప్రజాజ్యోతి' వేదించింది. ఖతార్ ప్రధాని, విదేశాంగ శాఖ సలహాదారు నేతృత్వంలోని ఈ బృందం శుక్రవారం ఉదయం ఇరాన్ చేరుకుని అమెరికాతో సమన్వయం చేసుకుంటూ తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మరోవైపు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నుంచి ఇరాన్ భద్రతాధికారి మొహసేన్ రెజాయీకి వచ్చిన ఒక లేఖను ఖతార్ రాయబారులు అందజేసినట్లు సమాచారం. అమెరికా తదుపరి సైనిక దాడులను నిరోధించేందుకు ఒక కొత్త దౌత్య మార్గాన్ని ప్రతిపాదించిన ఈ లేఖను టెహ్రాన్ స్వాగతించినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు, ఇరాన్‌తో వివాదాన్ని ముగించడంపై ట్రంప్ ఎప్పటిలాగే తన ద్వంద్వ వైఖరిని ప్రదర్శించారు. యుద్ధం ముగింపుపై తమకు ఎలాంటి తొందరా లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ శత్రుత్వాన్ని 'సాధారణ యుద్ధం కాదు' అని ఆయన అభివర్ణించారు. ఓవల్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. చర్చలపై ఇరాన్ ఆసక్తి చూపిస్తోందని, కానీ అది తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని అన్నారు. చివరికి సైనిక, పోలీసు సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉందని ఎగతాళి చేశారు.అంతేకాదు, యుద్ధం వల్ల ఏర్పడిన ఆర్థిక భారాన్ని కూడా ట్రంప్ తేలికగా తీసిపారేశారు. ఈ వివాదంపై వాషింగ్టన్ తక్కువ ఖర్చు చేస్తోందని, ఇతర ప్రాంతాల ద్వారా వచ్చే రాబడితో దానిని భర్తీ చేసుకుంటున్నామని పేర్కొన్నారు.

సీఎంకు అబద్ధాల్లో ఆస్కార్ అవార్డు

మొదటిపేజీ తరువాయి..

అడ్వకేట్‌ను నియమించి భూములు ప్రభుత్వానికి దక్కేలా న్యాయపోరాటం చేసి కాపాడారని గుర్తు చేశారు. మంచిరేవులలో 142 ఎకరాలు కాపాడామని గొప్పలు చెప్పుకుంటే కాంగ్రెస్ ఆ భూములు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేలా ప్రయత్నించిందని పేర్కొన్నారు. మంచిరేవుల్లోని 10 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని విమర్శించారు. భూపాలపల్లి భూములు, హయత్‌నగర్‌లోని భూములను కాపాడేందుకు బీఆర్ఎస్ అన్నిరకాలుగా కాపాడిందని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లను రేవంత్ రెడ్డి అప్పుగా తెచ్చుకున్నారని వెల్లడించారు.
100 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు రీఅలైన్‌మెంట్‌పై ఆందోళన చెందుతున్న నార్సింగి ప్రజలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కలిసి బాధితులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 100 ఫీట్ రోడ్ కోసం ఒక మార్కవుట్ ఇచ్చారు. అనంతరం బీఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇక్కడుండే స్థానికులు అక్కడ గుట్ట మీద హనుమాన్ టెంపుల్ ఉంది.. ఆ 2013లో ఇచ్చిన గెజిట్‌లో ఆ గుట్టను తొలగిస్తూ.. హనుమాన్ టెంపుల్‌ను కూడా తొలగిస్తూ 100 ఫీట్ రోడ్ వేస్తా ఉన్నారు.. ఆ టెంపుల్‌ను కాపాడాలని మా సబితక్క దృష్టికొస్తే.. ఆమె నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి రోడ్డు యదావిధిగా ఉంచుతూ ఆ టెంపుల్‌ను మాత్రం కాపాడుతూ.. ఆ గుడి పక్క నుండి 100 ఫీట్ల రోడ్డు వేసే విధంగా 2018లో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ ఇది.. మీ ఎవ్వరి ఇల్లుకు, ఏ అపార్ట్‌మెంట్‌కు కూడా ఇబ్బంది లేదన్నారు. ఆ పాత గెజిట్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన దాన్ని కంటిన్యూ చేస్తూ కేవలం టెంపుల్ దగ్గర మాత్రం చిన్న డీవియేషన్.. అక్కన ఓపెన్ ల్యాండ్ ఒకటి ఉంది.. ఓపెన్ ల్యాండ్ నుంచి మెయిన్ రోడ్డుకు కలిపే విధంగా 2018లో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గెజిట్. ఆ రోజు మేమెందుకు ఇచ్చినం.. పబ్లిక్ ఇంట్రెస్ట్.. ఒక టెంపుల్‌ను కాపాడాలి.. ఇక్కడ ప్రజలందరూ కోరుకుంటున్నారు.. మరి ఈ రోజు 2026లో కాంగ్రెస్ సర్కార్, రేవంత్ ప్రభుత్వం కొత్తగా గెజిట్ ఇచ్చింది.. ఈ గెజిట్ వెనుక ఏమైనా పబ్లిక్ ఇంట్రెస్ట్ (ప్రజా ప్రయోజనం) ఉందా..? ఎక్కడా లేదు.. ఓన్లీ ప్రైవేట్ ఇంట్రెస్ట్... ఒక ప్రత్యేక బిల్డర్ ఇంట్రెస్ట్.. అది ఈ గవర్నమెంట్ ఇంట్రెస్ట్ అని అన్నారు. ఇవాళ ఎంతమందితో ఆడుకుంటున్నరు.. ఈ ప్రాంతంలో సుమారు 2 వేల మంది నిద్రపోని రాత్రులను గడుపుతున్నామని ఒక సోదరీమణి చెప్తున్నది.. అసలు ఏమవుతామో.. ఏంటో మాకు అర్థమవుతలేదు..



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967